జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 15 జులై 2025 | సంపుటి: 18 | సంచిక: 129 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,జులై14(ప్రజాజ్యోతి): విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా

మిగతా1 2లో..

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**కొలీజియం సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు**

న్యూఢిల్లీ,జులై14(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి

మిగతా 2లో..

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే..
కొత్తగా 3.58లక్షల రేషన్‌కార్డుల పంపిణీ

- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టంలేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్‌కార్డుల పంపిణీ
- బీఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

నల్గొండ,జులై14(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు.

మిగతా 2 లో..



# జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సీఎంలతో 16న పాటిల్ భేటీ
- చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ/అమరావతి,జులై14(ప్రజాజ్యోతి): ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం

మిగతా 2 లో..

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

16న జరిగే సమావేశంపై కసరత్తు

హైదరాబాద్,జులై14(ప్రజాజ్యోతి): కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

మిగతా 12 లో..

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

న్యూఢిల్లీ,జులై14(ప్రజాజ్యోతి): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు

మిగతా 2 లో..

## రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

**ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్**

హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.




# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు

- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

న్యూఢిల్లీ,జూలై14(ప్రజాజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితుల య్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్

మిగతా 2 లో..



## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

**ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి**
**మండలి ఛైర్మన్‌కు తీన్మార్ మల్లన్న వినతి**

హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది

మిగతా 2 లో..

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

నల్లగొండ,జులై14(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు.

మిగతా 2 లో..

**మతపరమైన రిజర్వేషన్లకు**

# వ్యతిరేకం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి
సన్మాన సభలో కార్యకర్తలకు సూచన

నల్లగొండ,జులై14(ప్రజాజ్యోతి): మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలనుచేర్చడాన్ని అంగీకరించ బోమన్నారు. భారత్‌లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు. తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలన్నారు. బిజెపి చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటు-ప్పల్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక



విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మాత్రమే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. గత భారాస ప్రభుత్వం అవినీతిమయమైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని ఇబ్బందులు పెడుతోంది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజపా వైపు చూస్తున్నారని రామచందర్‌రావు అన్నారు.

# వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

**ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు**

**వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం**

**తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదలచేసిన మంత్రులు**

ఖమ్మం,జూలై14(ప్రజాజ్యోతి): కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని

మిగతా 2 లో..



# సంపాదకీయం

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చుడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరించాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పులు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించాయి.
ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ –రాజ్యాంగ సభ–భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు

మొదటిపేజీ తరువాయి..

నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు.
నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరపున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు



మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ–ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు–బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు–ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు–, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు–కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు–కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు



మొదటిపేజీ తరువాయి..

జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని



చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

మొదటిపేజీ తరువాయి..

చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు.

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్య్ర విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్య్రం, భావ వ్యవక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

మొదటిపేజీ తరువాయి..

ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటు–ను అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

మొదటిపేజీ తరువాయి..

కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న



ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

మొదటిపేజీ తరువాయి..

సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు-చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు. కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.

## పరామర్శ



దండేపల్లి, జులై 14 ప్రజాజ్యోతి : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి పాత్రికేయుడు మొదంపురం వెంకటేష్,గూడెం గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి పాత్రికేయుడు హరీష్ లను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సోమవారం పరామర్శిం శారు. వెంకటేష్ తండ్రి,హరీశ్ తల్లి ఇటివల మరణించారు. ఈ సందర్భంగా ఇరువురి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఎంపి వెంట కేవీ ప్రతాప్,జగన్ మోహన్ దాస్,మాజీ జెడ్పిటిసి మంద రాజయ్య స్థానిక మాల మహనాడు నాయకులు దమ్మ సునిల్,కొండా నరేష్,కిషోర్, దేవయ్య, దమ్మ నారాయణ, మినుముల శాంతి కుమార్, గారిశే రవిందర్, మూల కిషన్ గౌడ్,ప్రణీయ్,కొండా పెద్దయ్య, తిరుపతి, శంకర్, విక్కీ, సతీష్, జాశ్వంత్, శివ, సురేందర్ ఉన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ ఎదుట లెక్చరర్ల ధర్నా




ఆదిలాబాద్ టౌన్, జూలై,14 (ప్రజా జ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ డిజిఎల్ఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయినా రాహుల్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలు ప్రారంభమై నేటికీ 40 రోజులైనా డిగ్రీ గెస్ట్ లెక్చరర్‌లకు రెన్యువల్ చేయకుండా కాలయాపన చేయడంతో అధ్యాపకులకు విద్యార్థు లకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. డిగ్రీ కళాశాలలు జూన్ 2న తెరిచారని అధ్యాపకుల రెన్యువల్ మరిచారని విమర్శించారు. అలాగే రాష్ట్రం లోని 8 యూనివర్సిటీల పరిధిలోని 149 డిగ్రీ కళాశాలలో 1940 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. మా సేవల పైననే 30 నుండి 90%వరకు కళాశాలలు నడుస్తున్నాయి. జూన్ 2 నుండి కళాశా లలు నడుస్తున్నాయి. కానీ నేటికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాఠాలు బోధించే డిగ్రీ గెస్టు లెక్చరర్స్ లేక గత సంవత్సరంలో పనిచేసిన వారిని రెన్యువల్‌తో సర్వీస్కంటిన్యూ చేయకపోవడంతో విద్యార్థులకు పాఠాలు బోధించే అవకాశం లేకుండా పోయిందని దీంతో సిలబస్ కాక పాఠాలు అర్థం చేసుకోలేక విద్యార్థుల సం దేహాలు తీర్చేవారు లేక విద్యార్థులు అయోమయ గందరగోళ పరి స్థితిలో అవస్థలు పడుతున్నరు. గెస్ట్ లెక్చరర్స్ నియామక నోటిఫి కేషన్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల పాలిట శాపంగా మారి విద్యా ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకొని గత సంవత్సరంలో పనిచేసిన డిగ్రీ గెస్టు లెక్చరర్ లను రెన్యువల్ చేయాలి. మరియు ప్రభుత్వం త్రీ మెస్ కమిటీతో డెమో తీసుకునే విధానాన్ని రద్దు చేసి, గత సంవత్సరంలో పనిచేసిన ప్రతి డిగ్రీ గెస్ట్ లెక్చరర్ ను రెన్యువల్ తో సర్వీస్ కంటిన్యూ చేయాలి, గంటల పని విధానాన్ని రద్దు చేసికన్సాలిడేటెడ్ పే అమలు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన యూజీసీ నిబంధనల ప్రకారం ప్రతినెల 50వేల కన్సాలిడేటెడ్ పేతో 7 నెలలకు కాకుండా 12 నెలలకు వేతనం చెల్లించాలి అని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బి రాహుల్, ఉపాధ్యక్షులు సుభాష్ కోశాధికారి ఆనంద్, నారాయణ జావిద్, ప్రవీణ్ కుమార్ వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు క్రాంతి కుమార్‌కు జాతీయ మహానంది పురస్కారం

### – పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానోత్సవం





రామకృష్ణాపూర్, జులై 14(ప్రజాజ్యోతి) : అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ లోని రామయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ వేడుకల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ ఆఫ్ వార్త) దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై, వివిధ రంగాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం ఈ వేడుకల్లో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) కు జాతీయ మహానంది అవార్డు – 2025ను అందజేసి, ఘనంగా సన్మానించారు. క్రాంతి కుమార్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు, అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.

## బహుళార్ధక సాధక కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి







కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 14 ప్రజాజ్యోతి :
బహుళార్ధక సాధక కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు కొమరం భీమ్ జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడ గ్రామంలోని బహుళార్థక సాధక కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బహుళార్ధక సాధక ప్రయోజన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సరైన పద్ధతిలో ఉపయోగించుకొని ప్రయోజనం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల గురుకుల పాఠశాలలలో గల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ టిఎజిఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు విభాగం నందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి



కొమరంభీమ్ జిల్లా ప్రతినిధి జులై 14 ప్రజాజ్యోతి : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసి కూర్చున్నాయి విద్యార్థులకు యూనిఫార్మ్ పుస్తకాలు నోటు పుస్తకాలు ట్రంక్ బాక్సులు బెంచీలు బెడ్లు దుప్పట్లు చెద్దర్లు రాక ఇబ్బందులు పడుతున్నారు వీడితోపాటు త్రాగునీటి సమస్య మరుగుదొడ్లు మూత్రశాలలు సరిపడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ టి.ఎ.జి.ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు విభాగం నందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకి వినతి పత్రం ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో సర్వేలు నిర్వహించిన సందర్భంలో సమస్యలు వెలుగులోకి వచ్చాయి ముఖ్యంగా తిర్యాణి మండలం ఎస్టి గురుకుల పాఠశాలలో సమస్యల తోటి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది త్రాగునీరు కాలకృత్యాలకు లేక విద్యార్థులు సతమతమవుతున్నారు అదేవిధంగా మైదానంలో పరిశుభ్రత లేదు పెద్దపెద్ద మొక్కలు బండరాళ్లతో మైదానం ఉంది దానితో ఆడుకోవడానికి పాఠశాల లేదు అదేవిధంగా గిన్నెదరి ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ నందు రేకులు లేక వర్షపు నీరు వచ్చి విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారు. సమస్యలని వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీఏజిఎస్ జిల్లా అధ్యక్షులు కొరెంగ మాల శ్రీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే







కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 14 ప్రజాజ్యోతి : క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థినిలు హిమబిందు బిక్కుబాయి ఇటీవల ఎవరెస్టు శిఖరం బేస్ పాయింట్ చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు వీరికి కలెక్టరేట్ కార్యాలయ చాంబర్లో ఎవరెస్ట్ ఎక్కిన విద్యార్థినిలను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు ఎవరెస్ట్ అధిరోహించిన పూర్ణ స్ఫూర్తితో వివరిస్తూ అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమంలో డిడబ్ల్యూవో ఆడెపు భాస్కర్, డిఆర్‌డిఓ దత్త రావు పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 14, (ప్రజాజ్యోతి) : ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు. మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం తాండ్రా.జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు, మల్బరీ ఆకుల సాగుకు షెడ్ నిర్మాణానికి సిల్క్ సమగ్ర–2 పథకం కింద రూ.4.50 లక్షల వ్యయంతో, తొలి విడతగా రూ.93,775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు వినూత్నంగా ఆలోచించి కొత్త పంటల సాగు చేసి, అధిక లాభాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ ఖయ్యూం సేవలు మరువలేనివి

### – కుటుంబ సభ్యులకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం – కాంగ్రెస్ పార్టీకి ఖయ్యూం మృతి తీరని లోటు
### – ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ జులై 14 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం పాటు పడిన కట్టర్ కాంగ్రెస్ వాది దివంగత మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూం అని,వారి మృతి పార్టీకి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ ఖయ్యూం సంస్మరణ సభ నిర్వహించారు.ముందుగా ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్మి పార్టీ బలోపేతం కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన నేత అబ్దుల్ ఖయ్యూం అని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని పార్టీకి అంకితం చేశారని, వారు లేని లోటు తీర్చలేనిదన్నారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. తన వ్యక్తిగతంగా 1 లక్ష రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు సమావేశంలో అందజేశారు. ఏ సహాయ సహకారాలు కావాలన్నా తన ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరచి ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కేంద్ర సహాయ మంత్రి పర్యటన

### – జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు

కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 14 ప్రజాజ్యోతి : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 15, 16 తేదీల్లో కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా పర్యటించబడినట్లు జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు ప్రకటనలో తెలిపారు 15వ తేదీ సాయంత్రం 4.10 గంటలకు జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడతారని 4.25 గంటలకు ఆసిఫాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తారని 4.45 గంటలకు తుంపల్లి జె. జె. ఎం. సైట్ ను సందర్శించి లబ్ధిదారులతో భేటీ 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అధికారులు తిర్యాణి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహన 16వ తేదీ ఉదయం 9:30 గంటలకు సుంగాపూర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి సాటిలైట్ ప్రధానమంత్రి జన్ మన్ పనులను పరిశీలనా 9.40 గంటలకు ప్రధానమంత్రి జన్ మన్ జుగా జన్ భాగీదరి కార్యక్రమాల లబ్ధిదారులతో మాట్లాడుతారని 11.45 గంటలకు జనకాపూర్ ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో మాట్లాడి పిల్లల పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని, మధ్యాహ్నం 12:30 గంటలకు వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడుతారని 1.05 గంటలకు లింబుగూడ ప్రధానమంత్రి జన్ మన్ ఎం.పి.సి. భవనాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడతారని 2.40 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రజలతో మాట్లాడుతారని తెలిపారు సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు

## బహుళార్ధక ప్రయోజన కేంద్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు

### – జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి





కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 14 ప్రజాజ్యోతి : కొమరం భీమ్ జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడ లో ఏర్పాటు చేసిన బహుళార్ధక ప్రయోజన కేంద్రాన్ని కేంద్ర సహాయ మంత్రి హర్ష మల్హోత్ర చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి తెలిపారు సోమవారం కేంద్ర సహాయ మంత్రి పర్యటనలో భాగంగా లింబుగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుళార్ధక ప్రయోజన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద మంజూరైన బహుళార్ధక ప్రయోజన కేంద్రాన్ని ప్రజల అవసరాలకు వినియోగించడం జరుగుతుందని, కేంద్ర సహాయ మంత్రి పర్యటనలో భాగంగా ఈ నెల 16వ తేదీన ప్రారంభించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులతో సమీక్షించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాల సంక్షేమానికి ఈ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రం చుట్టుపక్కల గిరిజన గ్రామాలకు విద్య, ఆరోగ్యం నైపుణ్యాభివృద్ధి వంటి వివిధ సేవలను అందించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవనంలో నిల్వ ఉన్న కలప పట్టివేత



ఖానాపూర్ జూలై 14 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలోని శాంతి నగర్ కాలనీలో గల ఓ సంఘ భవనంలో అక్రమంగా నిలువ ఉంచిన కలపను అటవీశాఖ అధికారులు సోమవారం పట్టుకున్నారు విశ్వసనీయ సమాచారం మేరకు టేకు కలపను పట్టుకొని కేసు నమోదు చేసి స్థానిక అటవీశాఖ కార్యాలయానికి తరలించామని అన్నారు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కలప విలువతో పాటు ఈ అక్రమానికి పాల్పడిన వ్యక్తులు ఎవరో తెలుసుకుంటామని అటవీ శాఖ ఉన్నతాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు కే రత్నయ్య ఎస్ శ్రీనివాస్ కుతుబుద్దీన్ ఎఫ్‌బిఓలు నారాయణ నవీన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సకల కళల సంబురాల జాతరలో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు





రామకృష్ణాపూర్, జులై 14(ప్రజాజ్యోతి) : తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం రెండు రోజులపాటు నిర్వహించిన సకల కళాలు సంబరాలు జాతర–25 కార్యక్రమం ఆదివారం ముగిసింది. పోతన విజ్ఞానపీఠం వారి ఆడిటోరియం వరంగల్‌లో నిర్వ హించిన ఈ కార్యక్రమానికి వ్యాపారవేత్త ఆడెపు రవీందర్, చీఫ్ కోఆర్డి నేటర్ టీవీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పలు రంగాలలో నిష్ణాతులైన కళాకారులు, కళ బృందాలు హాజరై 30 గంటల పాటు ప్రదర్శన నిర్వహించారు. ఇందులో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల నుంచి వచ్చిన చిన్నారుల కూచిపూడి నృత్యాలు, జానపద నృత్యాలు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయని అన్నారు. మంచిర్యాల జిల్లా నుంచి రావటం కార్యక్రమలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు సమీక్ష, అక్షయ, శ్రీ వైష్ణవి, అభిజ్ఞ, అక్షయలకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమస్త వ్యవస్థాపకులు జడల శివ, హరిత, బెల్లంపల్లి హనుమండ్ల మధుకర్, రాకం సంతోష్, రామగిరి అర్జున్, ఆర్.ఆర్ ప్రసాద్ రావు, కళా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి రోడ్డు వేయండి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోరిన గ్రామస్తులు



దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామం వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన స్థితిలో ఉన్నదని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శలు చేశారు. అందుకు గాను సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు అందరు కూడా మా గ్రామానికి రోడ్డు వేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. హ జి లాపూర్ నుంచి మొదలుకుంటే లక్ష్మీ పల్లె వరకు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోయి సర్కస్ల మారిపోయిందని ప్రజలు అంటున్నారు. రాత్రి సమయంలో మా గ్రామానికి రావాలంటే వాహనదారులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని ప్రజలు అన్నారు. అధ్వాన స్థితిలో ఉన్న రోడ్డును బాగు చేయాలని నాయకులకు అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులుశ్రద్ధ తీసుకొని అధ్వాన స్థితిలో ఉన్న రహదారిని వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి

- ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూసుకోవాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేవరకద్ర మండలంలో ఎమ్మెల్యే పర్యటన..



దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి దేవరకద్ర మండలంలో మంగళవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పర్యటిస్తారని మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద నుండి కుడి ఎడమ ఆయకట్టు పంట పొలాలకు నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,తో కలిసి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేస్తారని ఆయన తెలిపారు.ఉదయం 11:00 గంటలకు దేవరకద్ర మండలం గురకొండ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఉదయం 12:00 గంటలకు మండల పరిధిలోని గద్దె గూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల%డ% మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

# ఇంటింటికి ఫీవర్ సర్వే ప్రారంభం





దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారము ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే కార్యక్రమాలను ప్రారంభించారు. వర్షాకాలం ఉన్నందువల్ల వివిధ రకాల కు సంబంధించిన వ్యాధులు వస్తాయని ఉద్దేశంతోనే ముందు జాగ్రత్తగా ఇంటింటికి సర్వే చేస్తున్నారు. ఫీవర్ ఉన్నవారికి మందులను పంపిణీ చేయడం జరుగుతున్నది. అలాగే బిసి కాలనీలో ఇళ్లముందు విపరీతంగా చెట్లు పెరిగిపోవడంతో అపరిశుభ్రంగా మారిందని దానివల్ల రాత్రి సమయంలో పాములు తిరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. అధికారులు శ్రద్ధ తీసుకొని ముళ్లకి చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సంపత్ కుమార్‌కి వినతిపత్రం అందజేసిన

# సోమనాద్రి కొండేరు గ్రామ నాయకులు



అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జులై 14: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామ నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ, సంపత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు నేషనల్ హైవే ఎన్ హెచ్ 44 నుండి కొండేరు గ్రామ ఆంజనేయ స్వామి గుడి వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వేసిన రోడ్ ఇప్పుడు కంకర తేలడంతో గ్రామస్తులకు ఇబ్బందిగా మారింది కాబట్టి మళ్ళీ మన కాంగ్రెస్ ప్రభుత్వమే పట్టించుకొని 30 ఫీట్ల సీసీ రోడ్డు మంజూరు చేయాలని కొండేరు గ్రామ ప్రజలు తరపున ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు కోరారు.అలాగే కోమటి కృష్ణయ్య ఇంటి నుండి గద్వాల రోడ్ ఎస్ ఎం ఓ కంపెనీ వరకు రోడ్డు పరిస్థితి దారుణంగా ఉన్నందువలన సీసీ రోడ్డు మంజూరు చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి వినతిపత్రం అందజేసారు.సంపత్ కుమార్ అనుకూలంగా స్పందిస్తూ పంచాయతీ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వివరాలు తెలుసుకొని అతి త్వరలో మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోమనాద్రి పోతురాజు,మరియు కొండేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి 71 దరఖాస్తుల స్వీకరణ






గద్వాల జులై 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 71 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ్ రావు లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం



దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సతీష్ కుమార్ రెడ్డి భార్యపి దంపతులకు సంబంధించిన వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది అని దానిని భక్తులు చేసుకోవాలని వారు కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయాభివృద్ధికి వస్తున్నది అని ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నాగభూషణం పాలక మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల పోరుకు సన్నద్ధం



దేవరకద్ర జులై 14 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవరకద్ర మేజర్ పంచాయతీని అప్గ్రేడ్ చేస్తూ దేవరకద్ర మున్సిపాలిటీగా ప్రకటించిన విషయం తెలిసిందే. దేవరకద్ర మండల కేంద్రం గత ఎలక్షన్లో మేజర్ గ్రామపంచాయతీగా ఎన్నికల జరిగిన ఉంది. ప్రస్తుతం మున్సిపాలిటీగా మారడంతో ఎలక్షన్ ఎప్పుడు జరుగుతాయని అన్ని పార్టీల ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. బీసీ రిజర్వేషన్ 42% శాతం అమలయ్యే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో దేవరకద్ర మున్సిపాలిటీలో 12 వార్డులుగా విభజించారు. అయితే ముందు పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా, లేక ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయా,లేక మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతాయా, అనే విషయం ప్రభుత్వ నిర్ణయం పై ఆధారపడి ఉంది. అయితే ప్రభుత్వ ఎన్నికల సంఘం నుండి పూర్తి విధానాలపై స్పష్టత ఇంకా రాలేదు. దేవరకద్ర మున్సిపాలిటీలో కొంతమంది పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇప్పటినుంచి హడావుడి చేస్తున్నారు. అయితే దేవరకద్ర మున్సిపాలిటీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొన్న పరిస్థితి తెలుస్తుంది. గతంలో దేవరకద్ర పరిధిలోగల 32 గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లే గతంలో గెలుపొందారు. ఆయా ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. అధికారంలోకి తాజాగా కాంగ్రెస్ పార్టీ రావడంతో బిజెపి, పార్టీలు ఎక్కువ స్థాయిలో కష్టపడుతున్న నేపథ్యంలో ఈసారి పోటీ రసవత్తరంగా మారే అవకాశాలు ఉన్నాయని మేధావులు అంటున్నారు.

**మున్సిపాలిటీ ఏర్పడటంతో నేతలలో చర్చలు మొదలయ్యాయి..**

దేవరకద్ర మున్సిపాలిటీ ఏర్పడడంతో చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుంది, ఎవరు చైర్మన్ అవుతారో వార్డుల్లో ఏ పార్టీకి ఎంత బలబలాలు ఉన్నాయని పలు పార్టీలు ఇప్పటికే సోషల్ మీడియా, వాట్సాప్‌లు, వివిధ వర్గాల స్థాయిలో ప్రచారం జరుగుతుంది అనటంలో అతిశయోక్తి లేదు. బీసీ లకు 42% ప్రభుత్వం నిర్ణయించడంతో అనుకూలంగా తమ తమ పార్టీల్లో పావులు కదుపుతూ తమ అనుచరుల ద్వారా కటౌట్లు ఏర్పాటు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత, మహిళలు, పెద్దలు ఎవరి వైపు ఉన్నారనే విషయాలపై దృష్టి సారించి వారిని తమ వైపు తిప్పుకోటానికి వివిధ రకాల ప్రణాళికలు వేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రచారంలో ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ అనే అనే అంశాలను అస్త్రాలుగా మార్చుకోబోతున్నట్లుగా సమాచారం తెలుస్తుంది. ఈసారి మున్సిపల్ ఎన్నికలు కేవలం అభివృద్ధి మాత్రమే కాక, వర్గాలు,కులాలు కుటుంబ రాజకీయాలు కూడా ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. ఎన్నికల నోటిఫికేషన్ సమయానికి అభ్యర్థుల ఎంపికపై తీవ్ర గందరగోళం పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. భారీ అంచనాలతో పార్టీలు ముందుకెళ్తూ దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరు సొంతం అవుతుందో వేచి చూడాల్సిందే..

**ఎవరి ప్రయత్నాలు వారివే!**

42% రిజర్వేషన్లు బీసీలకే అని ప్రభుత్వం ప్రకటించడంతో దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీకి గతంలో పరిపాలించిన కుటుంబం మరోసారి ప్రయత్నంలో ప్రారంభించాయని వినికిడి. కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానిక అమాత్యులు ఇప్పటికే తమ యొక్క సామర్థ్యాన్ని చూపించే విధంగా గెలుస్తున్నట్లు తెలుస్తుంది. తద్వారా బరిలోకి నిలిచే ప్రయత్నాలు చేస్తున్నారని గుసగుసలు నడుస్తున్నాయి. బిజెపి, బి ఆర్ఎస్ కలిసి తమ్ముడు వార్డుల్లో ఆయన పోటీ చేసి గెలవాలని చూస్తుంది. ఈ విధంగా ఎవరికి వారు తమదైన శైలిలో క్షేత్రస్థాయిలోకి దిగుతూ, ప్రజలకు దగ్గర అవ్వాలని తమ పార్టీ తరఫున బలమైన అభ్యర్థిని పోటీలో నిలబెట్టాలని నాయకులు ఇప్పటినుంచి కసరత్తు చేస్తున్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లు శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసినపుడే పూర్తి ఫలితం వస్తుంది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





గద్వాల జులై14(ప్రజా జ్యోతి ప్రతినిధి): లైసెన్స్డ్ సర్వేయర్లు నూతన సాంకేతికతను అభ్యసించి,క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే భూసర్వేలు ఖచ్చితత్వంతో నిర్వహించవచ్చని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూభారతి చట్టం-2025ను రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి తీసుకువచ్చింది.రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ తదితర ప్రక్రియల్లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వబడుతోందని తెలిపారు.మే 26న ప్రారంభమైన లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ,ప్రస్తుతం తుది దశలో కీలకమైన డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ పరికరాలపై ప్రత్యేక శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో,భూసర్వేలో డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ వంటి ఆధునిక పరికరాల వినియోగం అనివార్యమైందని పేర్కొన్నారు.ఈ టెక్నాలజీ ద్వారా భూ కొలతలు అత్యంత ఖచ్చితంగా,తక్కువ సమయంలో గుర్తించడం సాధ్యమవుతుందని,ముఖ్యంగా వ్యవసాయ భూముల హద్దులు,పరిమితులను స్పష్టంగా గుర్తించి భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ఈ శిక్షణలో ఉపయోగించే పరికరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయగలిగినప్పుడే అసలైన నైపుణ్యం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.శిక్షణ ముగిసిన అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి లైసెన్స్డ్ సర్వేయర్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. సర్వేయర్లు శిక్షణ సద్వినియోగం చేసుకుని లైసెన్స్డ్ సర్వేయర్లుగా మారాలని సూచించారు. లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం ఉపాధిని మెరుగుపర్చడమే కాదు,భూవివాదాల పరిష్కారానికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ ఏడీ రామ్ చందర్, మండల సర్వేయర్లు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ఆపండి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ భూమితో పాటు మున్సిపల్ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసి అక్రమంగా ప్లాట్లను విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకొని భూకబ్జాలను ఆపాలని వీహెచ్ పీ,ఆర్ఎస్ఎస్, హిందు వాహిని ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణమ్మకు వినతి పత్రం అందజేశారు. మక్తల్ పట్టణంలోని సర్వే నెంబర్లు 34, 35, 44లలో కోట్ల విలువైన స్థలాన్ని కాజేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ భూమిని కాజేసేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమయ్యారని, కానీ తాజాగా అధికార బలంతో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి, కర్ని స్వామి, మల్లికార్జున్, భీమ్ రెడ్డి,భీమేష్,నాగరాజు, రామాంజనేయులు, జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్వ,యాంకి గ్రామాలలో బోనాల పండుగ



నర్వ జులై 14 ( ప్రజాజ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు యాంకి, లక్కరి దొడ్డి, జక్కన్న పల్లె, గ్రామాలలో నేడు మంగళవారం ఆయా గ్రామాల్లో ఉత్సవాల సందర్భంగా బోనాల పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు, యామికే పోలమ్మ గుడి వద్దకు భక్తిశ్రద్ధలతో డైవార్ నుండి తెచ్చిన పూల తోరణాలతో, బోనం ఎత్తుకొని తాలా మేళాలతో డోలుబాజాయిస్తూ మహిళలు, గ్రామస్తులు భారీ ఎత్తున బయలుదేరుతారు, ఈ బోనాల పండుగను ప్రతి సంవత్సరం ఈ మండల వాసులు వైభవంగా జరుపుకుంటారు, కోళ్లు పొట్టేళ్లను, అమ్మవారికి బలిస్తూ తమ మొక్కలను తీర్చుకుంటూ నైవేద్యాలను సమర్పిస్తూ పండుగను జరుపుకుంటారు, ఈ ఉత్సవాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొననున్నారు.

# ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 14: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల కేంద్రంలో పి హెచ్‌సి హాస్పిటల్‌లో ఎంపీ మల్లు రవి 75 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు పండ్ల, బ్రెడ్,డాక్టర్ రాధిక అధ్వర్యం రోగులకు పంపిణీ చేసిన ఎర్రవల్లి మండలం మాజీ సర్పంచ్ అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జోగుల రవి అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరపడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు ఇటిక్యాల శాంతన్న,పుటన్ దొడ్డి మండా జగన్నాథ్, నాగన్న,రవి,పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువు



- విద్యార్థులకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్ విద్యార్థులు
- హాస్టల్ వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం..



**ఎల్కతుర్తి జూలై 13 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమన్న హాస్టల్ విద్యార్థులు. హాస్టల్ మొత్తంలో 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు,దాదాపు మూడు రోజులుగా వార్డెన్ విధులకు రాక విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోక పోవడంతో విద్యార్థుల చదువులలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వేళకు పాఠశాలకు వెళ్లలేక పోతున్నామని హాస్టల్లో ఉన్న 8 టాయిలెట్సలో కేవలం ఒక్కటే పనిచేయడం మిగతావి పనిచేయకపోవడం బాత్రూంలు సరిగా లేక స్నానాలు చేయకపోవడం వల్ల పిల్లలకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్లో దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం అయినందున సరైన బెడ్స్, పరుపులు, దుప్పట్లు లేనందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తాము బెడ్స్ లేక క్రిందనే పడుకుంటున్నామని రాత్రి వేళల్లో విష పురుగులు, పాములు, తేళ్లు వస్తుండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు యొక్క తీవ్ర ఆవేదనను తెలియజేశారు. హాస్టల్లో తనిఖీ చేయాల్సిన టువంటి అధికారులు కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని హాస్టల్లో బాధ్యతలు నిర్వహించాల్సిన వార్డెన్ సరిగా పట్టించుకోవట్లేదని అని హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మాకు కావలసినటువంటి ఏర్పాట్లు చేసి మా యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చక్కని విద్యను నేర్చుకునే దిశగా మమ్ములను పట్టించుకుంటారని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా నూతన కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి, జూలై-13 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా శాఖ నూతన కమిటీని ఎన్నిక చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరిక పూల మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ మహిళా కమిటీలు, బూత్ కమిటీలు సక్రమంగా పనిచేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, పార్టీ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలన్నారు. తరువాత నూతన కమిటీని ప్రకటించారు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఏలిమి మమత, ఉపాధ్యక్షురాలిగా జనగాని సావిత్రి, ప్రధాన కార్యదర్శిగా రేనుకుంట్ల పద్మ, కార్యదర్శిగా తోపేల రమ్య, కోశాధికారిగా కొంగొంటి కల్పన, సహాయ కార్యదర్శిగా రేనుకుంట్ల సంపూర్ణ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి రమాదేవి, పిట్టల లావణ్య, రుద్రారాపు ఐలకోరమ్మ బాధ్యతలు స్వీకరించారు. బూత్ లీడర్లుగా పల్లె కోమల, కొత్తకొండ సమత, రేనుకుంట్ల దీపిక ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు ఆలేటీ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు కసరబోయిన సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనగాం సంతోష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేనుకుంట్ల ప్రవీణ్, నేతలు తోపేల రమేష్, పోగుల రాజ్ దుర్గయ్య, దండబోయిన రవి, ఏమిలి పరుశురాములు, యాటకాల ఐలయ్య, ఏలిమి కుమారస్వామి, కొంగంటి రాజు, రేనుకుంట్ల అనిల్, పంజాల సాంబరాజు గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, గీకురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ లోకకళ్యాణార్థం

- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో చండీయాగం - ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి జులై 13 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్య దర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగము హైదరాబాద్ తుల్జా భవన్ ధర్మశాల కాచిగూడ నందు ఈనెల స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేదీ 14, సోమవారం రోజు గణపతి పూజతో ప్రారంభమై తేది 16, బుధవారం మహా పూర్ణాహుతి తెలంగాణ ప్రభుత్వానికి వేదమహాదా ఆశీర్వచనం పండిత సత్కారం అన్నప్రసాద వితరణతో యాగం సంపూర్ణం అవుతుందనే ఈ విష యము గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైనటువంటి యాగాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అందరు కూడా యాగ ప్రారంభం రోజు 14వ తారీకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా ఉండి రాజ్య పరిపాలన సస్యశ్యామలంగా సాగాలని లోకకళ్యాణార్థం నిర్వహించేటు వంటి యాగానికి హన్మకొండ జిల్లా అర్చకులు అందరూ హాజరు అవ్వాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు.

# కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం

కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి



**కొత్తగూడ జులై 13 ప్రజాజ్యోతి :** కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుల అధ్యక్షతన కొత్తగూడ మండలంలోని యుగేందర్ స్వగృహం వద్ద సంతాపసభను నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సంతాప సభకు ముందు తన చిత్రపటానికి పువ్వులువేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ యుగేందర్ కు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ కే,గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అణచి వేస్తు అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంఠం ఉన్న వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురలీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొని ప్రసంగించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగుర వెయ్యాలి

మాజీ ఎంపీపీ జినుగు అనిమీ రెడ్డి



**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** సన్నూరు, వెంకటేశ్వర పెల్లి, జయరాం తండా, బాల నాయక తండా, బురహాన్ పెల్లి, గ్రామాలలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆది వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూర్ గ్రామంలోరాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశం సన్నూర్, వెంకటేశ్వరపల్లి, జయరాం తండా, బాలు నాయక్ తండా, బురహాన్ పల్లి గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన నాయకులు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు, సుదగాని రంజిత్, గుగులోత్ రమేష్ తాజా మాజీ సర్పంచ్లు గూబ ఎల్లయ్య, నలా మాష సారయ్య, బానోత్ జగన్, పార్టీ ముఖ్య నాయకులు కుందూరు రమేష్ రెడ్డి, పయ్యాల కొమురమ్మళ్ళు, అల్లోజు వేణు, చిన్నపాక శ్రీను, పొన్నం కుమార్, కాయితోజు యాకమాచారీ, ఇంతల కుమార్, సంకినేని మల్లయ్య, పొన్నం సతీష్, సామ్రాట్, సురేష్, రాంబాబు, కొనుకటి రవి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



# దివ్యంగా నాయకుల ఆధ్వర్యంలో ముష్కమల్ల సుధాకర్ కు ఘన సన్మానం



**వరంగల్ సిటీ, జూలై 13(ప్రజాజ్యోతి) :** మున్నూరు కాపు జిల్లా సంఘం నూతనంగా అధ్యక్షునిగా నగరంలోని 33 వ డివిజన్ కరీమాబాద్ కు చెందిన ముష్కమల్ల సుధాకర్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు ముష్కమల్ల సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, కోశాధికారి బత్తిని రాజు, సలహాదారులు బైల గోపి, బండారి మహేందర్, నీలం రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# వంగపహాడ్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు క్షీరాభిషేకం



**హసన్ పర్తి, జులై 13(ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో, శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం వంగపహాడ్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, డీసీపీ మాజీ డైరెక్టర్ పూలమానిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మర్ర రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు నలబోలు రవీందర్, బూత్ కన్వీనర్లు ఇంజపూరి రాము, అరికెల లెనిన్, మొగిలిచర్ల నందం, వాసాల వంశీ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పోలాడు రామ్ రెడ్డి, ములకలపల్లి రాజు, గందు అశోక్ యాదవ్, మదూర్ కుమారస్వామి, ముస్కు రమేష్, కాంగ్రెస్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మందజీన్, సీనియర్ నాయకులు ఎండి ఆకు పాషా, మంద కుమార్ భాష, పైన కుమారస్వామి, పీఎస్ఎస్ డైరెక్టర్ గణేష్, చింతం కార్తీక్, ఉన్నల రాకేష్, మహారాశి చింటూ, ఆదర్శ, నాగరాజు, చంద్ర సేన తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆదరణ



**హసన్ పర్తి,జూలై-13(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తికి చెందిన పదవ తరగతి 1996-97 బ్యాచ్ విద్యార్థి పోరండ్ల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అతని మృతి వార్త తెలిసి స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటేశ్వర్లుకు మద్దతుగా, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని అదే బ్యాచ్కు చెందిన స్నేహితులు ముందుకొచ్చారు. వారు అందరు కలసి రూ.64,000 సేకరించి మిత్రుని కుమారుని పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి చెక్కు రూపంలో మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఆయన నివాసంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చాతల్ల వేణుగోపాల్, ఇమ్మడి రాజేందర్, పెద్దమ్మ శ్రీనివాస్, ముప్పు అశోక్, సంపత్ కుమార్, పురుషోత్తం రెడ్డి, కనక స్వామి, వంగ శ్రీనివాస్, రజనీకాంత్, యుగంధర్, శీలం వంశీ, కుమారస్వామి, బతుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి చంద్రమోహన్కు జన్మదిన శుభాకాంక్షలు



**హసన్ పర్తి, జులై-13(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్గా విధులు నిర్వర్తిస్తున్న కందుకూరి చంద్రమోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చాతళ్ళ వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను కిషన్, యువజన నాయకుడు జిర్ర అనిల్, పార్టీ నాయకులు గొర్రె రమేష్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులు గా గూడెల్లి రవి



**ఎల్కతుర్తి జూలై 13 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల ఆటో యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులు గా గూడెల్లి రవి,ఉపాధ్యక్షులు శనిగరపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం సాంబరాజు, కోశాధికారి కోరే బిక్షపతి, ప్రచార కార్యదర్శి కడారి రాజు, కమిటి సభ్యులుగా ఎర్ర రాజు, అంబాల సతీష్, గౌడిశాల సాంబరాజు, ఏయిత సంపత్, చిలుముల క్రాంతి, గుడాల సాయిగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొన్నే దేవేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా ముద్దరవేన వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు గూడెల్లి రవి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరికి ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా మారగాని బాలకృష్ణ ఎన్నిక



**మరిపెడ, జూలై 13 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ సిపిఐ జిల్లా 3 మహాసభలు ఈనెల 5,6తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో మరిపెడ మండలం నీలి కుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను జిల్లా సమితి సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది.మరిపెడ మండల కార్యదర్శి కొనసాగుతున్న బాలకృష్ణను పార్టీ విస్తీర్ణ కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దానిని గుర్తించి జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి విజయ సారథి జిల్లా సహాయ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు అప్పగించిన ఈ బాధ్యతని భవిష్యత్తులో పార్టీ విస్తీర్ణ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని ముందుకెళ్తానని అన్నారు.

# శ్రీనివాసరావు దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి

ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు' గ్రామంలో ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణరావు, సోమేశ్వరరావు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట శ్రీనివాస్ రావు మృతి సినీ రంగానికి తీరని లోటు

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావు మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రముఖ సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి బౌతిక దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు సినిమా రంగం గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు. కోట శ్రీనివాసరావు విలక్షణ వెండితెర నటుడు అని వారితో తనకున్న ఆత్మీయా సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం నూనె క్యాన్ పంపిణీ



**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుబిఆదేశాల మేరకు ఆదివారము వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గాడిపెల్లి రంజిత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్జ ను సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, పీ ఎ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడపెల్లి మల్లేష్, తాటికాయల కేతమ్మ, గాడిపెల్లి రాజు, గబ్బేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన..

నడిగూడెం, జులై 14 ,ప్రజా జ్యోతి: స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇటీవల శిక్షణ పొందిన స్థానిక



కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. కొల్లు శ్రీనివాస్ చేత ప్రొజెక్టర్ సహాయంతో మాదక ద్రవ్యాల ఉపయోగం వలన కలిగే దుష్ప్రభావాలు, పర్యవసానాలను వివరించడంతో పాటు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ లు మరియు అధ్యాపకులు కృష్ణ,మహేష్,ఈశ్వర్, ఉపేందర్, వేంకటేశ్వర రావు,నగేష్,మదార్,శ్రీనివాసరావు,ధనుంజయ,తేజ శ్రీ, మని,హేమ,శైలజ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది సుజాత,వెంకటేశ్వర్లు,నాగరాజు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కోదాడ రూరల్, జూలై 14 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నాయకుడు కెప్టెన్ వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో సోమవారం గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి



అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చౌడం హనుమంతరావు, గోపు సైదులు, ఊపి, ముట్టేని సతీష్, పిట్టల సైదులు, వేమ సైదులు, జానయ్య, పత్తిపాక శేఖర్, వీరబాబు, భాష బోయిన గోపి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు..

# వికలాంగుల మహా గర్జనకు బయలుదేరిన నడిగూడెం మండల వికలాంగులు .

నడిగూడెం ,జులై 14, ప్రజా జ్యోతి: సూర్యాపేటలో గౌరవనీయులు పద్మశ్రీ అవార్డు గ్రహీత అన్న మందకృష్ణ మాదిగ వికలాంగుల మహా గర్జన మీటింగుకు రావడం జరుగుతుంది 4000–నుండి 6000 పెన్షన్ కొరకు సూర్యాపేట జిల్లాలో అన్ని గ్రామాల నుండి వస్తున్న సందర్భంగా నడిగూడెం మండలం నుండి అన్ని గ్రామాల వికలాంగులు బయలుదేరడం



జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషే మాదిగ జండా ఊపి ఆ మీటింగ్ కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు నూకపొంగు గురవయ్య మాదిగ పాల్గొన్నారు అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది వారితో పాటు ప్రతి ఊరు నుండి వికలాంగులు ఆటోలో బయలుదేరారు ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల కార్యదర్శి కృష్ణమూర్తి కలింగరావు సైదులు కిన్నెర రఘుపతి కిన్నెర సాయి బాబా వృద్ధులు సీతారాములు పుల్లయ్య లింగయ్య గోవిందు తదితరులు పాల్గొన్నారు...

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

నాంపల్లి,జులై,14(ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దాపురంలో మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి నాంపల్లి పిహెచ్సి వైద్యాధికారులు భవాని, ఎమ్మెల్ హెచ్ పిలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు హాజరై 720 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యల కోసం పరీక్షలు చేశారు.36 మంది పిల్లలకు ఉచిత మందులు మరియు బ్లడ్ టెస్ట్ చేయడం జరిగింది. రక్తహీనత, పరిశుభ్రత,చర్మ వ్యాధులు, సీజనల్ వ్యాధులు గురించి ఆరోగ్య విద్య అవగాహన అందించారు. హాస్టల్ మరియు వంటగదిని తనిఖీ చేసి, సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్వహించాలని ఆదేశించారు. మరియు ప్రాంగణాన్ని శుభ్రంగా మరియు పొడిగా ఉంచాలని కోరారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండ

మునుగోడు : జూలై,14,( ప్రజా జ్యోతి )న్యూస్.... గురుజ రామచంద్రం.రైతు సంఘంభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్లగొండ జిల్లా 23వ మహాసభలు జూలై 15వ తేదీన దేవరకొండలో జరుగును ఈ మహాసభను సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజలు ప్రజా సంఘాలు రైతులు రైతు కూలీలు జయప్రదం చేయాలని నల్లగొండ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం.సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పత్రిక పరంగా పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ 1925న డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం జరిగిందన్నారు దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అనేక నిర్బంధాలు నిషేధాలను ఎదుర్కొని నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఆనాడు దేశ స్వాతంత్రం



కోసం బ్రిటిష్ పాలన.నుండి దేశానికి విముక్తి కోసం ప్రస్తుతం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ అని వారు అన్నారు జూలై 15వ తేదీన దేవరకొండ లో జరిగే మహాసభ కు అత్యధికంగా ప్రజలు.పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి పేచీలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే విధంగా అధికారులు కృషి చేయాలని అధికారులు మధ్య దళారీల.ఎవరు మాట వినకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలని ఇప్పుడు ప్రస్తుతం రైతులు తన వేసిన పత్తి చేలకు వరిచేలకు సరఫరా అదు.గుమందు గానీ మరియు. యూరియా. గాని. అందుబాటులో ఎరువుల కొరత ఉంటే ప్రైవేటు వ్యక్తులు యూరియాని అడుగు మందులని అధిక ధరలకు విక్రయించే అవకాశం అతివృష్టి అనావృష్టి రైతులు వేసిన పంటలకు వర్షాధారణ లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నష్టపోతున్నారు.అందుకని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మండల ప్రత్యేకాధికారులు వారి పరిధిలోని కె జి బి వి లు పాఠశాలలను సందర్శించాలి

- విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలి
- భవిత కేంద్రాల మెటీరియల్ స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి

నల్గొండ జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం వాతావరణం వేసవి లాగ ఉన్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, మండల విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ సిబ్బందిని రించారు. కాగా ఈ సోమవారం మొత్తం (138) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (82),జిల్లా అధికారులకు (56)



కోరారు. మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో సంతకం చేయాలని చెప్పారు. అనంతరం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్క వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# నారుమడులు ఎండు తున్నాయ్...సాగునీరు విడుదల చెయ్యాలి..!

మిర్యాలగూడ, జులై 14,(ప్రజాజ్యోతి): ప్రాజెక్టుల్లో వరద పోటెత్తుతుంది... సకాలంలో ఆయకట్టు కు సాగునీరు అందించి ఎండిపోతున్న నారుమడులను కాపాడి రైతులను ఆదుకోవాలని అన్నారు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ నాయక్, ఎమ్మెల్సీ ఎమ్ సి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు లు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాజెక్టులకు ఎగువ ప్రాంతాల నుండి విపరీతమైన వరద వస్తుందని కానీ అవగాహన రాహిత్యంతో సాగునీరు విడుదలలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందన్నారు.అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి లేదన్నారు. పరిపాలన చేతకాని సి ఎం,మంత్రులు డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తూ పరిపాలనను ప్రజా సంక్షేమాన్ని పక్కదారి పట్టిస్తున్నారన్నారు. పల్లెల్లో పాలన కుంటుపడిపోయిందని ఆరోపించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఉండేందుకు బీసీ వాదాన్ని లేవనెత్తారని, దానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవట్లేదని సాకు చూపించి తిరిగి ఆర్డినెన్స్ పేరిట రాష్ట్రంలోని బీసీలకు అన్యాయం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. బిసి లకు అన్ని రంగాల్లో 42








శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ బిఆర్ఎస్ తో సహా అన్ని పార్టీలు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తుందన్నారు. సివిల్ పనులలో కూడా 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు గతంలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎమ్ సి కోటిరెడ్డి మాట్లాడుతూ సీఎంతో సహ మంత్రులకు పరిపాలన పై విషయ పరిజ్ఞానం లేదని, కెసిఆర్ ను,కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ కాలం గడపడం తప్ప 19 నెలల్లో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రైతుబంధు, రుణమాఫీ పూర్తిగా అమలకు నోచుకోలేదన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్లాంట్ లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. గతంలో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేర్చాలన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించగా సమయం ఇవ్వడం లేదని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ను అనుచిత వ్యాఖ్యలు చేయటం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పద్ధతి కాదన్నారు. మహిళా అని చూడకుండా వ్యక్తిగత హననం చేసిన మల్లన్న కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బి ఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ్ సింహ రెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు బాలు నాయక్, లలిత హాతిరాం, ఎండి యూసుఫ్, కుందూరు వీర కోటిరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.a

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్ర

మంచిర్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): మున్సిపల్ కార్యాలయం లో సోమవారం మండల సమన్వయ కమిటీ సమావేశంలో మండల స్థాయి అధికారులతో సీజనల్ వ్యాధుల పైన టిబి ముక్తభారత్ 100 డేస్ కార్య క్రమం పైన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏ సి డి పి ఓ దీప వెంకటమ్మ, ఎంఈఓ సైదా నాయక్, సానిటరీ సూపర్వైజర్



శ్రావణ్, ఏ పీ ఎం ఐకెపి శ్రీలత, టిఎంసి మెప్మా, శ్రీలత, ఏపీ ఎం డి ఆర్ డి ఏ కే. పద్మ, జే. రేణుక, సీసీఐకేపి డి ఆర్ డి ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యానరేష్, సామాజిక ఆరోగ్యాధికారి నర్సింగరావు, పాల్గొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిబి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి మా ఆశా కార్యకర్తల గాని ఆరోగ్యకర కార్యకర్తలకు గానీ తెలియజేసినట్లయితే వారు కళ్లే నమూనాలు కలెక్షన్ చేసి వాళ్లకు టెస్టులు చేయించి పాజిటివ్ వచ్చినట్లయితే ట్రీట్మెంట్ ఇప్పిస్తారని తెలియజేయడమైనది అలాగే సీజనల్ వ్యాధుల గురించి కీటక జనిత వ్యాధుల డిసీజెస్ అంటే దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పాటిస్తే మలేరియా గానీ డెంగ్యూ గాని చికెన్ గున్యా గాని ఫైలేరియా గాని ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంచుకోగలమని తెలియజేయడమైనది సమావేశం ఉద్దేశం క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి డిపార్ట్మెంట్ వారు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సరోళ, పుష్ప, స్వరాజ్యం, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని బీసీలు సహించరు

బీసీ ఉద్యగ సంఘాల నేత బొమ్మనబోయిన శ్రీనివాస్ దాడి పై బీసీ కమిషన్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, జులై 14,(ప్రజాజ్యోతి): బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పరమైన పదవులు దక్కాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్యపరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జాగృతి సంస్థ వ్యవస్థాప కురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయటాన్ని బీసీ సమాజం సహించ బోధని బీసీ సంఘాల నేత, ఎమ్మెల్సీ మల్లన్న వ్యక్తిసహాయకులు బొమ్మన బోయిన శ్రీనివాస్



అన్నారు. సోమవారం జాగృతి నేతలు క్యూ న్యూస్ ఆఫీస్ కు చేరుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిబ్బంది పై దాడి చేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటుకు నెట్టి వేయబడిన బీసీ, ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాల్లో ప్రయారిటీ దక్కాలని మల్లన్న చేస్తున్న పోరాటం ప్రజలు గుర్తించి ఎక్కడికి వెళ్లిన అతనికి ఘన స్వాగతం పలుకుతూ తమ నాయకుడు వచ్చాడని భరోసాగా ఉంటున్న వేళ జాగృతి నేతలు బీసీ సమాజాన్ని భయపెట్టించే విధంగా కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్యూ న్యూస్ ఆఫీసులో విధ్వంసం చేశారని మండిపడ్డారు. బీసీ సమాజంపై అటాక్ చేస్తే ఉద్యమం ఆగక పోగా మరింత ఉధృతంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని ఇలాంటి దాడలకు ప్రయత్నిస్తే పరిణామాల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు..

# కరెంట్ షాక్ తో ఒకరు మృతి

చిట్యాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలో నివాసం ఉంటున్న జంగా లక్మా రెడ్డి(43) తండ్రి ఆదిరెడ్డి, ఇరిగేపల్లి గ్రామము, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన అతను వెలిమినేడు సమీపంలో రాంకీ ఎస్టేట్స్ నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తునాడు. అతడు కిరాయికి ఉండే ఇంట్లో బట్టలు ఆరేసే సమయం లో జె వైర్ కు కరెంట్ వచ్చి దాని తో మృతుడికి ఎలెక్ట్రిక్ షాక్ తో ఆదివారం చనిపోయాడు. ఈ విషయం పై అతని తల్లి జంగా సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.



## ప్రభుత్వ ఆదేశాలు రాగానే రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం

– తహసిల్దార్, నడిమెట్ల సత్యనారాయణ




**ఆర్మూర్ జులై 14 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మండలం పరిధిలో ఇప్పటివరకు 6300 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని ఇందులో నుండి సుమారుగా 4700, వరకు ఆమోదం కొరకు డిఎస్ఓ కు పంపించడం జరిగింది అర్హత లేని 322, రేషన్ కార్డ్ దరఖాస్తులను రిజక్ట్ చేయడం జరిగింది ఇంకా900 దరఖాస్తులు ప్రాసెస్ చేయాల్సి ఉంది వాటిని కూడా రెండు మూడు రోజులలో పరిశీలించి డీఎస్ఓ కు పంపడం జరుగుతుంది రేషన్ కార్డు ఉండి కుటుంబ సభ్యులు మిస్ అయితే మెంబర్అడిషన్ క్రింద 7106 మందిని వారి వారి రేషన్ కార్డులో పొందుపరచడం జరిగింది మండలంలో ప్రతి ఒక్క అర్హుడుకి రేషన్ కార్డు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ప్రజలంతా కూడా రేషన్ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన పనిలేదు ఎవరైనా డబ్బులు అడిగినట్లు జరిగితే మా దృష్టికి తీసుకురావాలని ఎవరైనా అక్రమవాసుల్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ తహసిల్దార్ తెలిపారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జులై 14. (ప్రజాజ్యోతి)** సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ ల తో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆర్జి దారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గానికి ఇన్చార్జును నియమించండి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 14.** ఈ రోజు బాన్స్ వాడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని హైదరాబాద్ లోని నంధీనగర్ నివాసం లో వారి సూచన మేరకు కలవడం జరిగింది బాన్స్ వాడ నియోజకవర్గనికి సంబంధించి ఇంచార్జి ని ఇప్పటికే కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు ఒక్కటి రెండు రోజులలో ప్రకటించడం జరుగుతుంది కావున స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవాలి అని కార్యకర్తలను నాయకులను కోరటం జరిగింది మీ ఎన్నికల్లో నేను హరీష్ రావు స్థానిక హమాజీ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబ్బేర్ పాల్గొని మీ మీ గ్రామ పంచాయతీ. మండల పరిషత్ ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మేము తీసుకుంటాం అని చెప్పటం జరిగింది ఈ కార్యాలయం లో బి.ఆర్.ఎస్. వి మాజీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ఎర్రవట్టి. బోడ రాంచందర్. కుర్మ గంగారాం. మార్గం శ్రీనివాస్. శంకర్. లక్ష్మణ్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి బహుజన అలాయ్ బాలాయ్‌కి

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆహ్వానం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 14.** మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కామారెడ్డి బహుజన అలాయ్ బలయ్ కి రావాలని ఆహ్వాన పత్రికనిచ్చిన జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీ నిర్వహిస్తున్నటువంటిఈ నెల 27-7-2025న రాజ్యాంగ పరిరక్షణ బహుజన ఆలయ్ బలయ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూహైదరాబాద్ సోమాజిగూడ లోచెన్నూర్ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆహ్వానించడం జరిగింది.వాటి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. తప్పకుండా వస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,ఏఐఏవైఎస్ మాచారెడ్డి మండల అధ్యక్షులు మారుపాక లక్ష్మి రాజం, బీబీపేట్ మండల ఉపాధ్యక్షులు రొద్ద రాజు,కామారెడ్డి టౌన్ జనరల్ సెక్రెటరీ దెబ్బటి రవితేజ, సదాశివానగర్ ప్రధాన కార్యదర్శి బోండ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- వైన్ షాపులలో టెండర్లు లేకుండా వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి
- వికలాంగులకు వివాహ ప్రోత్సాహ బహుమతులను ఐదు లక్షలకు పెంచాలి
- వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి
- ఆగస్టు 13న వికలాంగుల గర్జనను విజయవంతం చేయాలి
- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు




**కామారెడ్డి ప్రతినిధి జులై 14. ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునీ మేము మాట తప్పమనే విధానాన్ని నిరూపించుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయాధ్యక్షురాలు సుజాత సూర్యవంశం అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన అఖిల పక్షాల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలు వాటి అమలకు ఇచ్చిన అమీల విషయంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి గతంలో ప్రభుత్వం పెండింగ్లో ఉన్న అంశాల అమలుకై పోరాటం మొదలు పెట్టిందన్నారు.వైన్ షాపులలో టెండర్లు లేకుండా వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి, వికలాంగులకు వివాహ ప్రోత్సాహ బహుమతులను ఐదు లక్షలకు పెంచాలి, వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలకు ఆవస్తున్నప్పటికీ అన్ని అవయవాలు ఉండి ఏదో ఒక పని చేసుకుని జీవించగల వర్గాలకు ఏదో విధంగా మీకు వీలైనంతవరకు హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబురాలు

– మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం – బీమా చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ





**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి, జూలై 14** మహిళల సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. బోర్గం(పి)లోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి వడ్డీ లేని రుణాలు, బీమా చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. మహిళల అభివృద్ధికి సోలార్ ప్లాంట్లు,ఉచిత బస్సుల ప్రయాణం, పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు, బజార్లు, స్కూల్ యూనిఫాం స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల వంటి అంశాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. వెనుకబడిన మహిళలకు చేయూతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. నాలుగేళ్లలో మహిళల సంక్షేమానికి రూ. లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో చట్టసభలలో 33% రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి పంపినట్టు వెల్లడించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్లు రుణాలు మంజూరు చేశామని, రూరల్ నియోజకవర్గంలో 5,781 సంఘాలకు రూ. 5.91 కోట్లు ఇచ్చినట్టు వివరించారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్,పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నవీన్ గౌడ్, ఎల్లయ్య, సాయరెడ్డి, సొసైటీల చైర్మన్లు రామచంద్ర గౌడ్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సెగ్మెంట్‌లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

– కలెక్టర్‌తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ





**అర్బన్ ప్రజాజ్యోతి జులై 14:** మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి ఆయా సంఘాల మహిళా సభ్యులు వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మహిళల ఉచిత ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోందని, 18 నెలల కాలంలోనే ఆర్టీసీకి రూ. 6500 కోట్లు చెల్లించిందని అన్నారు. మహిళా సాధికారతను కేవలం నినాదానికే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేసి చూపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళను వారి పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. స్వశక్తితో మహిళలు సాధికారత దిశగా పయనించేలా సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మహిళా శక్తి బజార్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తూ వారి ఆర్థిక పురోగతికి బాటలు వేస్తోందని అన్నారు. ఏటా రూ. 25 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కేవలం ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాజకీయ రంగంలో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాలకు సూచించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందని అన్నారు. జిల్లాలోని 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 5781 మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా అమలు వల్ల బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం వర్తించడంతో పాటు మహిళా సంఘం యధావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జూలై 16 న జరిగే 2 వ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయండి

– వైస్- ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు

**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 14:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో జులై 16 న ప్రతిష్టాత్మకంగా జరిగే రెండవ స్నాకోత్సవాన్ని విజయవంతం చేయాలని వైస్ - ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. రెండవ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో కామర్స్ సెమినార్ హాల్లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ ల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు మాట్లాడుతూ 2006లో 6 విభాగాలతో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయం నేడు 24 విభాగాలలో 31 కోర్సులకు విస్తరించిందన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి బిక్నూరు పీజీ సెంటర్ , సారంగపూర్ లో ఎడ్యుకేషన్ కళాశాల తో పాటు జిల్లా వ్యాప్తంగా 109 అనుబంధ కళాశాలలు ఉన్నాయన్నారు. ఈ స్నాతకోత్సవంలో 2014 నుండి 2023 వరకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 15,557 మంది విద్యార్థులు లోగ్రాడ్యుయేషన్ లో 60,660 మంది విద్యార్థులు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో 10,079 మంది విద్యార్థులు తమ డిగ్రీలు పూర్తి చేసినారన్నారు. ఈ స్నాతకోత్సవంలో 16 మంది దాతల సహకారంతో 16 విభాగాల నుండి మొదటి ర్యాంకు పొందిన 130 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు జూన్ 30, 2025 వరకు ఏడు విభాగాలలో పరిశోధనలు పూర్తి చేసుకున్న సుమారు 156 మంది పరిశోధకులకు పీహెచ్డీ పట్టాలు గవర్నర్ మాన్యశ్రీ జిష్ణుదేవ్ వర్మ గారి చేతుల మీది నుండి ఇవ్వనున్నారని వైస్ ఛాన్సలర్ తెలిపారు. ఈ స్నాతకోత్సవానికి ఐ ఐ సి టి మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకారున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రిసెప్షన్ కమిటీ, డయాస్ కమిటీ, సీటింగ్ ఏర్పాటు కమిటీ, సెనేట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, హాస్పిటాలిటి కమిటీ, ఎంట్రీ అండ్ రెగ్యులేషన్ కమిటీ, ప్రెస్ సెండ్ మీడియా కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ, డిసిప్లిన్ కమిటీ, గోల్డ్ మెడల్స్ నిర్వహణ కమిటీ, క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ కన్వీనర్లు ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ ఆంజనేయులు, ప్రొఫెసర్ కె రవీందర్ రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 94 ఫిర్యాదులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 14:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న పై దాడిని

## బీసీలపై జరిగిన దాడిగా ఖండిస్తున్నాం

– మోత్కూరి నవీన్ గౌడ్

– నిజామాబాద్ జిల్లా గౌడ సంఘము అధ్యక్షులు సర్వాయిపాపన్న మోకుదెబ్బ



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బీసీ ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రోత్బలముతో అగ్రకుల దురంకారంతో ఈ దాడిని ప్రోత్సహించడం జరిగిందని తీన్మార్ మల్లన్న పై కాదు ఇది బీసీసమాజం పైజరిగిన దాడి అని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీదని బీసీల గురించి మాట్లాడే అర్హత కల్వకుంట్ల కుటుంబానికి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అనే పేరుతో కల్వకుంట్ల కవిత అగ్రకుల దురంకారంతో తెలంగాణలో ఈ బీసీ దుకాణం ప్రారంభమైందని కేసీఆర్ ఆడుతున్న నాటకంలో బీసీలను పావులుగా వాడుకుంటున్నారని నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే మీ తండ్రిగారు మీ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసేసి ఒక బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రకటించమని డిమాండ్ చేయాలని అదేవిధంగా దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి బీసీగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుగా ఒక బీసీ మహిళను ప్రకటించి దమ్ముంటే అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా ఒక దళిత నాయకుని ప్రకటించాలని మోత్కూరి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు తెలంగాణ మొత్తం మీద కెసిఆర్ ఒక దుకాణం కేటీఆర్ ఒక దుకాణం హరీష్ రావు ఒక దుకాణం కల్వకుంట్ల కవిత ఒక దుకాణం మీ కుటుంబంలో మీరే నాలుగు దుకాణాలు ఓపెన్ చేసి మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఈ కుట్రలు బీసీలు గమనించి తగిన గుణపాఠం చెప్పాలని తీన్మార్ మల్లన్న పై చేసిన దాడిని కవిత వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే బీసీ సమాజం మీ వెంటాడుతుందని బీసీ కుల సంఘాలు ఏకమై మీకు బుద్ధి చెప్పేరోజు వస్తుందని తెలంగాణలో మీ దుకాణాలు త్వరలో మూతపడే విధంగా బీసీలు ఉద్యమిస్తారని మీ కుటుంబ సభ్యులు బీసీల గురించి ఎస్సీలు గురించి ఎస్టీల గురించి మాట్లాడే హక్కు లేదని మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతుంటే ఓర్వలేని తనంతో దాడులు చేయటం ఏంటని మోత్కూరి నవీన్ గౌడ్ ప్రశ్నించారు.

### పదవ తరగతిలో ఉత్తమ

## ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం







**వెల్దుర్తి ప్రజాజ్యోతి జూలై 14** వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వెల్దుర్తి గ్రామానికి చెందిన గుంటుకు భావనను, రెండో స్థానంలో ఉత్తీర్ణత సాధించిన హనుమాద్రి చంద్ర వర్ధన్ మరియు మూడో స్థానంలో జగ్గ శ్రీ చరణ్ లను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సత్తయ్య కుమారుడు నరేందర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం మరియు నగదు పురస్కారంతో సన్మానించారు. జిల్లా స్థాయిలో కామిక్ కాంపిటేషన్ లో ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తనలను మరియు ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థులను కూడా సన్మానించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కట్లే నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి గ్రామానికి పేరు ప్రకృతి తేవాలని, మరియు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా విద్యార్థులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న నరేందర్ కి మండల విద్యాధికారి ఏ యాదగిరి మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము ఇతర ఉపాధ్యాయులు, మరియు కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి మరియు నరసింహులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం కావాలి

**– ప్రజావాణిలో 66 దరఖాస్తుల స్వీకరణ – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 14:** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్,తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒకే సమస్య పైన పలు మార్లు వినతిని సమర్పించకుండా... ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తు లకు సంబందించి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగానే...తీసుకున్న నిర్ణయన్ని సదరు వ్యక్తి కి సమాచారాన్ని చేరవేయాలన్నారు.లేనిచో మళ్ళీ అదే సమస్య పైన వినతి సమర్పించేందుకు గ్రీవెన్స్ కి ప్రజలు రావలిసిన అవసరం ఏర్పడుతుందన్నారు..పదే పదే గ్రీవెన్స్ కి వచ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని... వారి సమస్య పరిష్కారం జరిగే తీరును వివరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ప్రజావాణిలో భూ సమస్యల 14 , పింఛన్లు-07, ఇందిరమ్మ ఇండ్లు-06 ఇతర సమస్యలు - 39 మొత్తం - 66 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

– జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలి

– నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యాలయం లేకపోవడం వలన క్షేత్రస్థాయిలో గిరిజనులకు సంక్షేమ పథకాలు అందడం లేదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎన్ టి ఎఫ్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ ఎల్లం తో కలిసి సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ లో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడిచిన నేటి వరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజన ప్రజల కై ప్రభుత్వం కేటాయించిన సంక్షేమ పథకాలకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేవారు లేకపోవడం వలన తాము ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాలకు దూరమవుతున్నామన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పథకాలలో ఉపకరవేతనాల వివరాలలో తప్పులున్న, ఫిర్యాదు చేయాలన్న సిద్దిపేట జిల్లాలో అధికారులు లేకపోవడం వలన సంగారెడ్డి వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, ప్రతి గ్రామంలో ఎరుకల సమాజం ఉన్నప్పటికీ రాజకీయంగా ఎలాంటి అవకాశాలు అందడం లేదని వారిని గుర్తించాలని కోరినట్లు తెలిపారు.

### స్పందించి.. కాలేశ్వరాన్ని సందర్శించి

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన..!






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లాలో కాలేశ్వరం మట్టినీ మాయం చేస్తూ, వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలోని మూడు మండలాల మీదుగా కాలేశ్వరం పనులు ప్రారంభించగా, అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ మేరకు ఆదివారం " కాలేశ్వరం మన్ను.. అక్రమార్కుల కన్ను" అనే శీర్షికతో ప్రచురితమైన 'ప్రజాజ్యోతి' కథనానికి సంబంధిత కాళేశ్వరం అధికారులు స్పందించారు. సోమవారం కాలేశ్వరం ఏఈఈ సుజాత రాణి, చాంద్ ఉస్మానీ, సిబ్బంది కృష్ణ, అశోక్, రామ్'పర్వేశ్ లతో కలిసి కాలేశ్వరం ప్రాజెక్ట్ ఇరువైపులా ముమ్మరంగా సందర్శించారు. అనుమతులు లేకుండా అక్రమార్కాలకు పాల్పడిన రహస్య స్థలాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఏఈఈ సుజాత రాణి మాట్లాడుతూ అనుమతులు లేకుండా కాలేశ్వరం మట్టిని ఇష్టానుసారంగా తరలిస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులను ఉపేక్షించబోమన్నారు. అనుమతులకు విరుద్ధంగా మట్టినీ తరలిస్తే జెసిబి, హిటాచి, టిప్పర్లు, ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది

**– 4 రోజుల్లో సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్టుకు రైతులకు సాగు నీటిని విడుదల చెయ్యాలి**

**– నీటిని విడుదల చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తాం**

**– మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి) జులై 14:** మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మా దేవేందర్ రెడ్డి.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, రైతులు,జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసిసోమవారం వినతి పత్రం అందజేశారు. ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టు కు సాగునీటిని విడుదల చేయాలని లేదంటే మెదక్,నర్సాపూర్ నియోజక వర్గాల రైతులతో పెద్ద ఎత్తున మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని మెదక్ జిల్లా బీఅర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి లు హెచ్చరించారు. మెదక్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు కలెక్టరేట్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటికి,సిద్దిపేట, గజ్వేల్,సిరిసిల్లా అంటారు తప్ప ఇక్కడి రైతుల పరిస్థితి పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు.సింగూరులో నీళ్లు ఉన్నపటికీ ఘనపూర్ ప్రాజెక్టు కు 0.4 టీఎంసీలు వాటాగా రావాల్సినవి విడుదల చేయడం లేదని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం హాయంలో సమయానికి నీళ్లు వదిలిపించామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రైతులు ఎన్నడు రోడ్డెక్కిన పరిస్థితి లేదు అన్నారు. సింగూరు,కాళేశ్వరం జలాలు, కొండపోచమ్మ సాగర్ నుండి హాల్దీ ప్రాజెక్టుకు సాగు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ప్రోటోకాల్ పాటించండి**

నర్సాపూర్ నియోజక వర్గంలో దుబ్బాక నియోజకవర్గం లోని నార్సింగ్,చేగుంట, గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండలాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలను కాదని ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఎమ్మెల్యేలు కానీ అధికార పార్టీ ఇన్చార్జ్‌లు నాయకులు చేస్తున్నారని, అధికారులు ప్రోటోకాల్ పాటించండం లేదని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్ ఇవ్వకుండా అధికార పార్టీ నేతలకు పోలీస్ లు ఎస్కార్ట్ ఇస్తున్నారని మండి పడ్డారు. ప్రోటోకాల్ విషయంలో సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం జరగకుండా చూడాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కొకన్వీనర్ కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్, న్యాయవాది జీవన్రావు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, మాయ మల్లేశం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్, మెదక్ నర్సాపూర్ నియోజక వర్గంలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా ల్యాబులు నిర్వహించాలి

**– జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ రావ్**

**మెదక్ ప్రజాజ్యోతి ) జులై 14:** అటల్ టింకరింగ్ ల్యాబ్ లను జిల్లా లో ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ రావు సోమవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో రెండు రోజులపాటు ప్రారంభమైన శిక్షణా తరగతులను. జిల్లా విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సైన్సును ప్రయోగశాలకు అనుసంధానం చేస్తూ మరియు నిత్యజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ప్రయోగశాలను నిర్వహించుకుంటూ బోధించాలని, విద్యార్థులకు బోధించాలని ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి కోరారు .అటల్ టింకరింగ్ ల్యాబ్ జిల్లాలోని 30 పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ల్యాబ్ నిర్వహణపై అవగాహన కల్పించడానికి రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణలత మరియు రిసోర్స్ పర్సన్ నవీన్, కిరణ్ లతో పాటు 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవల్ని వినియోగించు కోవాలి

**– జిల్లా అదనపు ఎస్పి ఎస్ మహేందర్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జులై 14:** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** ఈ నెల 16 న హుస్నాబాద్ లో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) సిద్దిపేట జిల్లా 4వ మహాసభలు జరగనున్నాయని,ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి మహాసభలు జరుపుకుంటామని అందులో భాగంగా సిపిఐ సిద్దిపేట జిల్లా 4వ మహాసభలు హుస్నాబాద్ లో జరగనున్నాయని, ఈ నెల 16న మహాసభల సందర్భంగా హుస్నాబాద్ లో అంబేద్కర్ చౌరస్తానుండి కెజేఆర్ గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలతో ప్రదర్శన ర్యాలీ జరుగుతుందని, అనంతరం మహాసభ ను నిర్వహించుకుంటామని తెలిపారు..ఈ మహాసభలకు ముఖ్య అతిథిలుగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ,జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకట రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ హాజరవుతారన్నారు.. ఈ మహాసభలలో పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేస్తామని, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని ఆయన తెలిపారు.. ఈ మహాసభలలో ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు,,పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు..

### మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు

## శ్రీ కాళికా దేవి బోనాల ఆహ్వాన పత్రికను అందించిన జిల్లా అధ్యక్షులు







**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 14:** మెదక్ పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో ఈనెల 18 నుండి 20 వరకు జరిగే శ్రీ కాళికాదేవి బోనాల జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పూన. రవి చారి, సంఘం సభ్యులు కలసి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కాళికాదేవి బోనాల జాతర కు రావాల్సిందిగా కోరారు.వీరితో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, పాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్. మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, నాయకులు బట్టి. ఉదయ్, సాయ గౌడ్, మరియు విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవి చారి, సభ్యులు రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**జగదేవపూర్: జూలై 14(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన కదుర్ల పార్వతి ముదిరాజ్ కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన గౌరిశంకర్ పంతులు సోమవారం ఇంటికెళ్లి పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం రూ. పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, ఇలిటం కరుణాకర్ రెడ్డి బట్టు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిలా మారుస్తుంది

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బేషన్సే కాదు బేసిక్స్ కూడా తెలియదని సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి యాదవ్, కోల రమేష్ గౌడ్ అన్నారు..మండుటెండల్లో సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం మత్తల్లు దూకిపిస్తే.... ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిలా మారుస్తుందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు.తెలంగాణ సమాజం పట్ల, నీటి వసతుల పట్ల కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు.రైతు ప్రయోజనాలను ఫణంగా పెడితే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కల్లపల్లి పంప్ హౌస్ వద్ద నీటి ఎత్తిపోతలు ప్రారంభించి రైతులకు నీరు అందివ్వాలని డిమాండ్ చేశారు..గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా రైతు మొగులుకు ముఖం పెట్టి చూడలేదని ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతు వర్షాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు..కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా అందించడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎరువుల ధరను పెంచి రైతుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిలు ఒకరికి ఒకరు రక్షణ కవచంలా నిలుస్తున్నాయని అన్నారు. ఎప్పటికైనా రైతులకు రక్షణ కల్పించి రైతు సంక్షేమ పాలన కొనసాగించేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు దగ్గరగా వస్తున్న ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా నియమించకపోవడం రైతుల పట్ల కాంగ్రెస్కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుల నేతృత్వంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడతామన్నారు. తెలంగాణ ప్రాంతంపై, ప్రజలపై ఆంధ్ర నాయకుల అవహేళనలు ఎక్కువయ్యాయని.... వీటిని మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టుల ద్వారా ప్రభుత్వం రైతులకు నీరు అందించాలని లేనిపక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వంలో మోటర్లు ఆన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ కాపాడుకోవడం గురించి ఆలోచించడం మాని ప్రజా పాలనపై దృష్టి సారించాలని హితువు పలికారు. సమావేశంలో నంగునూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, కౌన్సిలర్ సుందర్, నాయకులు మొహీజ్, ఎల్లయ్య, బాబు, సతీష్, ఆకుబత్తిని, రాము, గోరేమియా పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆదాయం కంటోన్మెంట్ కే చెందాలి..

**– కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**తిరుమలగిరి జూలై 14 (ప్రజా జ్యోతి) :** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే 303.62కోట్ల రూపాయలు కంటోన్మెంట్ ప్రజల అభివృద్ధికే చెందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా భేటీ అయి నియోజకవర్గంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ప్రాంతంలో నెలకొన్న పలు అంశాలను ఎమ్మెల్యే సిఈఓ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. ప్రధానంగా మర్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలం నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపునీటితో ముంపుకు గురి అవుతున్న తరుణంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే కోట్ల రూపాయల నిధులనుండి ఈ నాలా విస్తరణ పనులు చేర్చి, ఈ ముంపు ప్రాంతాలకు విముక్తి కలిగించాలని కోరారు. అదేవిధంగా దోబీ ఘాట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి కంటోన్మెంట్ నుండి ఇచ్చే లేఖను త్వరగా ఇవ్వాలని కోరారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి చేసే అభివృద్ధి పనుల విషయంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్ఓసి విధానాన్ని సడలించాలని సిఈఓ ను కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలో వెటర్నరీ ఆసుపత్రి లేదని, అభివృద్ధిలో భాగంగా ఒక వెటర్నరీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు.

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా 19 వినతులు

**– ప్రజావాణిలో వచ్చిన వినతులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే**




**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి,చందానగర్ ,యూసుఫ్ గుడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 3 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక,పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా ఉచిత ఫ్యాక్టర్ డిస్ట్రిబ్యూషన్ ఫ్యాక్టర్ అస్సే టెస్ట్ క్యాంప్

**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్లోని పర్వాణ హాల్లో హీమోఫిలియా సొసైటీ హైదరాబాద్,ఇంటాస్ ఫౌండేషన్ సహకారంతో ఫ్యాక్టర్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. ఇంటాస్ ఫౌండేషన్ మద్దతుతో 120 మంది హిమోఫిలియా వ్యాది గ్రస్థులకు ఫ్యాక్టర్–8 ఇంజెక్షన్ 240 వయల్స్ ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమంలో, హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక & లక్ష్మీ హాస్పిటల్లో ఎండి డాక్టర్ పమేలా నారాయణ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హెమోఫిలియాపై డాక్టర్ పమేలా నారాయణ్ అవగాహన కల్పించారు,నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా మాట్లాడారు. రక్తస్రావం సమయంలో కీళ్ళు ఎలా స్పందిస్తాయో ఆమె వివరించారు. ప్రతి హిమోఫిలియా రోగి ఫిజియోథెరపీ చేయడం ద్వారా వారి కీళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి. హెమోఫిలియా లక్షణాలు మరియు రోజువారీ జీవితంలో హిమోఫిలియా లక్షణాలను ఎలా ఎదుర్కోవాలో డాక్టర్ రాధికకు అవగాహన కల్పించారు. 85 మంది లబ్ధిదారులకు ఫ్యాక్టర్ అస్సే టెస్ట్ నిర్వహించబడింది. సుభాష్, అధ్యక్షుడు హేమంత్,వైస్–ప్రెసిడెంట్, చంద్ర శేఖర్, హైదరాబాద్ హీమోఫిలియా సొసైటీ కార్యదర్శి హైదరాబాద్ హైదరాబాద్ చాప్టర్ తరపున ఇంటాస్ ఫౌండేషన్ తరపున కరుణాకర్,సుజాత శివ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**– తాళ్ల గూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో 10లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభం**



**నందిగామ, జూలై 14(ప్రజాజ్యోతి):** రంగా రెడ్డి జిల్లా నందిగామ మండలం తాళ్ల గూడ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో 10లక్షల రూపాయలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. అనంతరం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల ను నాటిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సిం లు,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి, నర్సింలు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం - మంత్రి కొండ సురేఖ

- ఎమ్మెల్యే నిధులను కేటాయించి ఆలయాల అభివృద్ధికి కృషి
- నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1కోటి 14.50లక్షలు మంజూరు








**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో బోనాల పండుగను పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర అటవీ – పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం పరిగి పట్టణంలోని బహార్ పేట్, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే గారి నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి, అదేవిధంగా బిసి కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి అలాగే ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని, ఆలయాల సౌందర్య వృద్ధి, సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే టిఆర్ఆర్ చొరవతో పరిగి నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1కోటి 14.50లక్షలు మంజూరు చేయడం జరిగిందని, గత ప్రభుత్వం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను విస్మరించి, ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయాయని, రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాలను అభివృద్ధి చేయడం మన బాధ్యత" అని తెలిపారు. ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ గతంలో దేవాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి ఉండేదని. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆదర్శంగా నిలిచి గ్రామాల ఆధ్యాత్మిక వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తోందని అన్నారు. భవిష్యత్లో మరిన్ని ఆలయాలు అభివృద్ధి చేయాలని సంకల్పించాం అని తెలిపారు.

**– పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం...** పరిగి పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు.

ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్, డిఎఫ్ఓ, తహసీల్దార్, ఎంపిడిఒ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, జరుపుల శ్రీనివాస్, చిన్న నర్సింలు,దండు అశోక్, అనెం ఆంజనేయులు, తౌరియా నాయక్, సర్వర్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి,నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, అన్వర్, గణేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జులై 14(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం)జ 131 డివిజన్ బాపు నగర్ వాసులు పరిపటి అజిత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/–ల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్)ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపు నగర్ వాసులు పరిపటి అజిత–రూ 60,000/–ల సీఎంఆర్ఎఫ్ –మంజూరి పత్రాన్ని (చెక్కు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా




ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**పడాల కుటుంబ సభ్యులకు పరామర్శ**



**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పడాల వెంకట్ స్వామి సతీమణి మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ పడాల యాదమ్మ ఇటీవలే మరణించారు. సోమవారం పడాల కుటుంబ సభ్యులు జిపీఆర్ ఫామ్ హౌస్ లో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొని యాదమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె



ప్రతాప్ రెడ్డి, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, మర్పల్లి కృష్ణా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, జనార్ధన్,బ్యాగరి నర్సింలు, మాణిక్య రెడ్డి, కృష్ణ పడాల కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 8 కోట్లతో మధురాపురం బిటి డబుల్ రోడ్డు పనులు ప్రారంభం



- ఆనందంలో మధురాపురం వాసులు
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"కు గ్రామస్తుల కృతజ్ఞతలు
- బిటి రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి హాజరైన నాయకులు

**నందిగామ, జూలై 14(ప్రజాజ్యోతి) :** ఫరూక్ నగర్ మండలం మధురపురం గ్రామంలో సోమవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులు లంచనంగా ప్రారంభం అయ్యాయి. గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పనుల ప్రారంభోత్సవానికి హాజరై పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రోడ్డు పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చి రోడ్డు పనులు ప్రారంభించడంతో గ్రామంలో నాయకులు ప్రజలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మండల మాజీ జెడ్పిటిసి పి వెంకట్రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, గ్రామ మాజీ తాజా సర్పంచ్ శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు



పుల్లారెడ్డి అమర్నాథ్ రెడ్డి, వినాయక గౌడ్, జక్కు మాధవరెడ్డి, లక్నాపురం బుచ్చిరెడ్డి, రవి, పర్వత్ రెడ్డి, బండి శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధురపురానికి చెందిన రైతు గ్రామస్తులు జక్కు మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఎంతోకా లంగా ప్రజలు ఈ రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని వి నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవతో గ్రామస్తుల కోరికను మన్నించి రోడ్డు పనులను వెంటనే చేపడుతున్నందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు తరఫున స్థానిక నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం



**యాలాల్ జూలై 14 ప్రజాజ్యోతి :** ఎన్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో నిరుపేదల కోసం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగులయ్య, రమేష్ లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాస్నం గ్రామంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి, ఎన్ ఎన్ ఆర్ యువసేన సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు యువ నాయకుడు పల్లె ఆశప్పతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ.... 100 మందికి పైగా రోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మరో 25 మందికి ఆపరేషన్ల కోసం రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ చేయించుకుని రోగుల కోసం ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. గ్రామంలో ఇది వారిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సదుద్దేశంతో ఉచిత క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ అధినేత లొంక నరసింహులు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంలో తమకు సహకారం అందించినందుకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు సంగమేశ్వర్ విజయ్ సచిన్ బలరాం తదితరు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు బిఆర్ఎస్ సిద్ధం

**– ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎద్రొకొంటాం**

**– రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి**



**తాండూర్ జులై 14 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చిన బిఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం వద్ద గల పార్టీ కార్యాలయంలో తాండూర్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయిసమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ మండల ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ మండలంలో ఎన్నడు కూడా కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించ లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మరోసారి విజయ డంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 14(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లోని దేవేందర్ నగర్ కాలనీవాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా ఉన్న ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ చౌరస్తా రోడ్డు వరకు నూతన సీసీ రోడ్ల ఏర్పాటు కొరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి 34 లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ దేవేందర్ నగర్లో ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు మంజూరైన సీసీ రోడ్డు మార్గాన్ని కాలనీవాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కారించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు దేవేందర్ నగర్ లో ఇబ్బందికరంగా ఉన్న రోడ్డు సమస్యలు నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేశానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్సలో మరిఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పూలమ్మ, జహంగీర్, మహేష్, శివప్పా, ఎల్లారెడ్డి,గొలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్,బురాన్, హనీఫా ఫాతిమా పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని



టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీ శ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డినవీన్,రాము,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు బిందెలతో నీరు పోస్తున్న మహిళలు

**ట్రాన్స్‌ఫార్మర్ పాడై కరెంట్ లేక.. వరి నారు ఎండి పోకుండా బిందెలతో నీళ్లు పోస్తున్న రైతులు**

జగిత్యాల రూరల్,జులై 14, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మం. రంగదామునిపల్లిలోని గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందున్న ట్రాన్స్‌ఫార్మర్ పాడై కరెంట్ లేక, వర్షాలు సకాలంలో కురియక నారుకు నీళ్లు లేకుండా ఎండుతున్న



పంటలు చూసి ఈ వరి నారును కాపాడుకోవడం కోసం వరి నారు ఎండిపోకుండా బిందెలతో నీళ్లు పోసుకుంటున్న రైతులు గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్స్ పాడై 10 రోజులైనా ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయకపోవడంతో పంటను రక్షించుకోవడానికి కొందరు మహిళలు వరి నారును రక్షించుకునేందుకు బిందెలతో నీటిని తీసుకొని వచ్చి వరి నారును కాపాడుకుంటూ పంట కొరకు ఉపయోగ పడే నారును రక్షించుకున్నారు ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ చేపించకుండ ఉ ఒడటాన్ని చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

జగిత్యాల, జూలై14, ప్రజాజ్యోతి
జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా కార్య వర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 9న నిర్వహించిన టి యు డబ్ల్యూ జే, ఐ జేయు జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా, జీవిత భీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడల హరికృష్ణ, హైదర్ ఆలీ ఆల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చొప్పదండి సింగిల్ విండోకు అవార్డు

చొప్పదండి, జూలై 14 (ప్రజా జ్యోతి): నాబార్డ్ 44 వ వార్షికోత్సవం సందర్భంగా చొప్పదండి సింగిల్ విండోకు "బెస్ట్ పెర్ఫార్మింగ్ పిఎసిఎస్" అవార్డు ను ప్రకటించారు.ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో జరిగే నాబార్డ్ 44 వ వార్షికోత్సవం అవార్డుల కార్యక్రమంలో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ద్వారా సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, కార్యదర్శి కళ్యెం తిరుపతి రెడ్డి అందుకోనున్నారు. చొప్పదండి సొసైటీకి ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు సంఘ పాలకవర్గాన్ని సిబ్బందినిఅభినందించారు.పాలకవర్గం సమష్టిగా సభ్యుల అవసరాలకు తగ్గట్టుగా తగు నిర్ణయాలు తీసుకొని, వాటిని సిబ్బంది ద్వారా అమలు పరిచి సంఘం ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నారని అభినందించారు.

## పరామర్శ

కోనరావుపేట:జూలై.14(ప్రజా జ్యోతి)
వట్టిమల్ల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు లక్కం రాజారాం పరిశుద్ధ సిబ్బంది లింగంపల్లి నరసయ్య గత ఐదు రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కొనరావుపేట బిజెపి మండల నాయకులు పరామర్శించి రైస్ బ్యాగులు అప్పగించారు ఇందులో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ ప్రధాన కార్యదర్శి భైరగోని సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్ కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ దుర్గం తిరుపతి జెట్టి విజయ్ బొంగు రవి గుండ శ్రీకాంత్ వేణు పుట్టపర్తి పరశురాం జలపతి ఉన్నారు



## ప్రణాళికలు కాదు - ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం కావాలి

-ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్

జగిత్యాల, జులై14, ప్రజాజ్యోతి:
ప్రభుత్వ పాలన అనేది పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యం అనేది ఒక పండైన వృక్షంలా ఉంటుంది. కానీ అది పండాలంటే భూమిని దున్నాలి, నీళ్లు పోయాలి, విత్తనాలు వేయాలి, ఎరువులు వేయాలి, సంరక్షించాలి. అదే విధంగా, ప్రజాస్వామ్యంలో ఫలాలు రావాలంటే ప్రభుత్వ విధానాలు కేవలం ప్రణాళికల కాగితాల్లో కాకుండా, ప్రజల జీవితాల్లో అమలులోకి రావాలి.ఇటీవలి కాలంలో చర్చనీయాంశంగా మారిన అంశం యూ ఆకారపు సమావేశ ఏర్పాట్లు. ఇది చూసేందుకు, వినేందుకు ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కనిపించ వచ్చు. కానీ ఇది కేవలం హద్దులు ఉన్న వినూత్న ఆలోచన మాత్రమే. వాస్తవంగా చూస్తే, ఇది ప్రజల జీవితాలను మేల్కొల్పే మార్గం కాదు. ఎందుకంటే, ఇటువంటి కూర్చునే ప్రణాళికలు చేసినంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కారం కావు. అసలు సమస్యలను పట్టించుకుని వాటి పరిష్కారాలపై కార్యాచరణ చేయడం వాస్తవ ప్రజాస్వామ్య లక్షణం.ప్రభుత్వ సేవలు తీసుకుంటున్న కోట్లాది పౌరులకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ క్రింది అంశాల్లో తీవ్రంగా ఆచరణాత్మకంగా స్పందించాలిఆరోగ్య సంరక్షణ: ప్రభుత్వ దవాఖానలు ప్రజలకు నమ్మకంగా ఉండాలి. మందులు, సిబ్బంది, శుభ్రత, అత్యవసర సేవలు అన్నీ సమగ్రంగా అందించాలి.విద్యా వ్యవస్థ: ప్రభుత్వ పాఠశాలలు నాణ్యత పరంగా ప్రైవేట్ విద్యాసంస్థలకు పోటీ ఇవ్వగలిగే స్థాయిలో ఉండాలి. ఉపాధ్యాయుల సంఖ్య, భవనాలు, విద్యా పద్ధతులు అన్నీ మెరుగుదల చెందాలి.ప్రభుత్వ వసతిగృహాలు (హాస్టల్స్): చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హాస్టళ్లు కనీస సౌకర్యాలున్నవిగా ఉండాలి. ఆహారం, రక్షణ, శుభ్రత వంటి అంశాల్లో తక్షణ చర్యలు అవసరం.గృహ వసతి: పేదలకిచ్చే ఇంటి స్కీమ్‌లు, బడ్జెట్ లెక్కల్లో కాకుండా భౌతికంగా నిర్మించి, వారి చేతికి కట్టివ్వాలి. అప్పటికే నిర్మిత గృహాలు వాడుకలో ఉండేలా చూడాలి.తాగునీటి సరఫరా: ప్రతి కుటుంబానికి నాణ్యమైన తాగునీరు అందేలా ప్రభుత్వం ఖచ్చితంగా పని చేయాలి. బోరుబావులు ఎండిపోతున్న ఈ వేళ నీటి భద్రతకు చర్యలు అవసరం.మౌలిక సదుపాయాల మూల్యాంకనం: ప్రజల జీవితాల్లో ఎలాంటి



మార్పు వచ్చిందో స్పష్టంగా అంచనా వేసి, ప్రతీ స్కీమ్‌కు సమీక్షలు జరిపి, ప్రజల అభిప్రాయాలతో మార్పులు తేవాలి.ఈ అంశాలన్నింటిలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటేనే ప్రజాస్వామ్య పండు ఫలిస్తుంది. లభించే వనరులు ప్రజలకు మేలు చేయాలంటే ప్రసిద్ధమైన సభా ఏర్పాట్లకన్నా విలువైనది ప్రజా సమస్యలపై కార్యాచరణ. కూర్చునే శైలిలో కాకుండా పని చేసే శైలిలో ప్రభుత్వ యంత్రాంగం ముందుకు సాగాలి.ప్రభుత్వానికి జనం ఇచ్చే ఓటు ఒక పట్టు మాత్రమే కాదు, అది బాధ్యతల కట్టె కూడా. ప్రజలు ఆసరాగా ఆశించే ప్రభుత్వ సేవలు అనేకం ఇంకా అమలులోకి రావాల్సిన అవసరం ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే — ప్రభుత్వ నిధులు, పథకాలు, కృషి అన్నీ యు–ఆకారపు ఏర్పాట్లలో కాకుండా, హృదయ ఆకారపు పాలనలో ఉండాలి.ఈ దేశ ప్రజలకోసం చెమటోడ్చే పాలన రావాలంటే మాటల సభలకు బదులుగా కార్యసాధక కార్యక్రమాలు, ఆచరణాత్మక ప్రణాళికలు, సమీక్షాత్మక విధానాలు అవసరం. అప్పుడే ఈ దేశ ప్రజాస్వామ్యం పండును పండించగలదు. అప్పుడు మనం గర్వంగా చెప్పగలం

## తీన్మార్ మల్లన్న మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి...

--జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్

--జగిత్యాల నియోజకవర్గ పోలీస్ స్టేషన్లలో మల్లన్న పై మూకుమ్మడిగా పిర్యాదులు

జగిత్యాల అర్బన్, జూలై14, ప్రజాజ్యోతి:
తీన్మార్ మల్లన్న నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అలాగే మహిళా సమాజానికి వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల రూరల్,రాయికల్, సారంగాపూర్ మండల పోలీస్ స్టేషన్ లలో సోమవారం బీ ఆర్ ఎస్ నాయకులు జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత పై తీన్మార్ మల్లన్న అనుచిత వాఖ్యలు చేసిన సందర్భంగా వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్కడికక్కడ వేరువేరుగా పిర్యాదులు చేశారు
ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ కవిత మీద అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మల్లన్న వ్యాఖ్యలు మహిళ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు కాపాడిన కల్వకుంట్ల కవితక్క బీసీ ల కోసం పోరాటం చేస్తే ఒక బీసీ బిడ్డ వి అయి ఉండి ఇలాంటి నీచపు వ్యాకాలు చేయడం యావత్ మహిళా సమాజాన్ని అవమానించినట్లే అని అన్నారు.ఎమ్మెల్సీగా కొనసాగే నైతిక హక్కు తీన్మార్ మల్లన్న కు లేదని తీన్మార్ మల్లన్న ను శాసనమండలి సభ్యత్వాన్ని



తొలగించి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.నిరసన తెలపడానికి వచ్చింది బీసీ బిడ్డలే అని తెలిసి కూడా వాళ్ళ మీద దాడులు చేయించడం అంటేనే బీసీ సమాజానికి మల్లన్న ఏమి సందేశం ఇస్తున్నారో అర్థం అవుతుందని అన్నారు.ఇలాంటి క్రిమినల్ అలోచన కలిగిన తీన్మార్ మల్లన్న బీసీలకు ఏం న్యాయం చేయగలడని ప్రశ్నించారు.మహిళల మీద గౌరవం లేని మల్లన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఈసందర్భంగా తెలిపారు.బీసి ఉద్యమాన్ని పక్కదారి పట్టించడం కోసం దురుద్దేశ్యంతో మల్లన్న చేసిన వ్యాఖ్యలే ఇవి అని తెల్చి చెప్పారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక్స్ చైర్మన్లుమాజీ ఏ ఎం సీ చైర్మన్లు మాజీ కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యుడికి ఘనంగా సన్మానం

--జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ప్రజాజ్యోతి మల్లాపూర్ విలేకరి నిమిషకవి రాజేష్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల, జులై14, ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లాలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లాలో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే. సురేందర్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర



మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం ముఖ్య అతిథులుగా పాల్గొని టీయూడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లాపూర్ మండల ప్రజాజ్యోతి విలేఖరి నిమిషకవి రాజేష్ కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడల హరికృష్ణ, హైదర్ ఆలీ ఆల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి కి కేంద్ర మంత్రి కృషి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

జమ్మికుంట, జూలై14( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట రైల్వే స్టేషన్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం



సందర్శించారు. రైల్వే స్టేషన్ ఉన్న సమస్యలు, ప్రయాణికులను, రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రయాణికుల, సరుకు రవాణా రాకపోకులకు ఎంతో కీలకమైందన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఆదిశగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ రైల్వే స్టేషన్ లో భాగంగా ఆధునికరించడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. జమ్మికుంట ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రైల్వే పుట్ ఓవర్ బ్రిడ్జిని కొత్తపల్లి వరకు పొడిగింపు, లిఫ్ట్ సౌకర్యం, హై లెవెల్ ప్లాట్ ఫామ్ నిర్మాణం ముఖ్యమైన పలు రైళ్లు జమ్మికుంట రైల్వేస్టేషన్ లో హాల్టింగ్ అయ్యే విధంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, ఎదులాపురం అశోక్, బచ్చు శివన్న, మోతె స్వామి, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, నిరుపరాణి, కేస స్వరూప, బల్బుకూరి రాజేష్, ఉడుగుల రవి, కొమ్ము అశోక్, పోడెటి అనిల్, రామస్వామి, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, మేక సుధాకర్ రెడ్డి, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాను అందజేసిన కాంగ్రెస్ నాయకుడు

వీణవంక జూలై 14:(ప్రజాజ్యోతి )
వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సిసి కెమెరాను




అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలను,గ్రామ గ్రామాన అనుకోని ప్రమాదాలు, దొంగతనాలు,అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు,దొంగలను పట్టుకునేందుకు,నిఘా నేత్రాలు,ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ, ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేయకుతుందన్నారు.సోలార్ సిసి కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్ కు ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనుల వేగవంతానికి ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించాలి

కరీంనగర్ బ్యూరో,జూలై 14, (ప్రజాజ్యోతి)
జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన, కిచెన్ షెడ్ టాయిలెట్, ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనినీ పర్యవేక్షించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మతులు చేపడుతున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా సంక్షేమ అధికారి ఈ పనులను పర్యవేక్షిస్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అర్హులైన లబ్దిదారులు ఉంటే తదుపరి జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్ లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విధానాన్ని కట్టడి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.



ప్రజావాణికి 339 దరఖాస్తులు
"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు.గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు.గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని,అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.బహుళ సార్థక ప్రాజెక్టుల







నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుదాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు.ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు.మహిళా సంఘాల సభ్యులు,సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు,బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి,హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్,చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్.శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు,ఏ.పి.ఎం.లు,మహిళలు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

పాలేరు జూలై14 ప్రజా జ్యోతి

గిరిజన తండాకు చెందిన ఓ పేదింటి బిడ్డకు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు హైదరాబాద్ లోని కార్పొరేట్ హాస్పిటల్ లో దగ్గరుండి చేర్పించి, వైద్య సిబ్బందికి సూచనలు చేసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈనెల మూడో తేదీన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కూసుమంచి మండలం ధర్మ తండా పర్యటనకు వెళ్ళినప్పుడు మంచంలో అచేతన స్థితిలో ఉన్న సింధు



పరిస్థితిని కళ్లారా చూసి మంత్రి, ఎంపీ స్పందించారు. ఈమె తండ్రి ఇటీవల చనిపోవడం, వైద్యం చేయించేందుకు ఆర్థిక స్తోమత లేదని తల్లి గోడు వెల్లబోసుకోగా దగ్గరుండి చికిత్స చేయిస్తామని ఆరోజు మంత్రి పొంగులేటి అభయమిచ్చిన విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం.ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా వెళ్లి హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. తదుపరి వైద్యంపై సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. కావాల్సిన మందులు కూడా ఇప్పించి, ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని బాధితురాలి కుటుంబ సభ్యులకు సూచించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు,తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదనీ, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని,రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివ రావు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్,టి.ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత,మందుల ఉపేందర్,హరీష్,శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి,ఎలక్ట్రానిక్



మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి,మెట్రోవెంకటరెడ్డి,పానకాలరావు,అంతోటి శ్రీనివాస్,వెంకటకృష్ణ,మోహన్,గోవిందు, వంగూరి ఈశ్వరి,తిరుపతిరావు,వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ ,ఎస్.యాదగిరి,డి.సాయి సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను,పెంటి వెంక టేశ ్వర్లు, ఈ స ంప ల్లి వెంకటేశ్వర్లు,అప్పారావు,శ్రీధర్,వేణుగోపాల్, పి. వి. సునీల్, స తీష్సాయి కార్తీక్, గ ణేష్, ముర ళి, క ళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండ ఎర్రజెండా

ఇల్లందు, జులై 14, ప్రజాజ్యోతి:

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సిపిఐ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సిపిఐ 19వ మహాసభలో ఆయన మాట్లాడుతూ వందేళ్ళ సుదీర్ఘ సిపిఐ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పోరాటాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాకార్లు, భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలు, దేశ్ ముఖ్ లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కడుపు కొడుతుందని, పోరాడి సాధించుకున్న చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి 4 లేబర్ కోడులను కార్మిక లోకంపై రుద్ది దుర్మార్గపు పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దేశంలో బడా బాబులకు అనుకూలంగా చట్టాలను సవరించుకుంటూ పోతున్నారని, బిజెపి ప్రభుత్వం ప్రత్యేక రాజ్యాంగాన్ని తెచ్చేందుకు కుట్రలు పండుతుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో సిపిఐ పూర్తిస్థాయిలో ప్రాతినిధ్యం ఉండాలని, ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోని ముందుకు సాగాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ ద్వారా ఇల్లందు డోర్నకల్ మైబాద్ పినపాక నియోజకవర్గం అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందని స్పష్టం చేశారు. డిసెంబర్ 26న సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. 21 ఏరియా సిబిఐ కి కంచుకోట లాంటిదని, ఎంతోమంది సిపిఐ నాయకులు ఆ ప్రాంతం నుండి తయారు అయ్యారని పేర్కొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో జూలై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో 25 కోట్లకు పైగా సంఘటిత సంఘటిత కార్మికులు రోడ్డుపైకి రావడంతో బిజెపి ప్రభుత్వం భయాందోళనకు గురైందన్నారు. దేశభక్తి సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో ప్రజలు వాడే నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు బాగా పెరిగాయని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అదా నీ అంబానీలకు కట్టబెట్టి ప్రైవేట్ పరం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. దేశంలో 37% ఓట్లతో గెలిచిన బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలకు 51 శాతం మద్దతు ఉంటేనే కొనసాగుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులు ఆదివాసి ప్రజలు రెండువేల మందికి పైగా బీజేపీ దమనకాండ కు మృతి చెందారని ఆరోపించారు. 2026 మార్చ్ లోపు మా వయసును అంతం చేయడం కాదని, 2026 లోపు దేశంలో విద్య, గా, బోడు, కొమరారం లను మండలాలుగా ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ అధికార పార్టీతో కలిసి ఉన్న ప్రజలు ఎదుర్కొనే ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ




వైద్యం రైతుల గిట్టుబాటు ధర అందించాలని డిమాండ్ చేశారు. మణుగూరు ఏరియాలో ఓసి నిర్వాసితులకు ప్యాకేజ్ ఇచ్చిన విధంగానే పూసపల్లి ఓసి నిర్వాసితుల ప్రాంతాలైన 21 ఏరియా, పూసపల్లి, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్, 24 ఏరియా వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని 2019 సింగరేణి చట్టం ప్రకారం అమలు చేయాలని, లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో సింగరేణి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇల్లందును రెవిన్యూ డివిజన్ సభ్యుడు మిర్యాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర సభ్యుడు దేవరకొండ శంకర్ ఏఐటియుసీ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, సిబిఐ పట్టణ కార్యదర్శి భాస శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బంధం నాగయ్య, పట్టణ, మండల మహిళా కార్యదర్శులు కమటం చంద్రకళ, తడికల శ్రీలక్ష్మి, నాయకులు ఉడత ఐలయ్య, వద్ల శ్రీను, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సరైనది కాదు..

మల్లన్నపై దాడిని ఖండించిన రామకోటమరాజు..

తల్లాడ, జులై 14 (ప్రజా జ్యోతి న్యూస్):

సమాజంలో పేద, బడుగు బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం పాటుపడుతున్న తీన్మార్ మల్లన్న పై, ఆయన మీడియా సంస్థపై దాడి చేయడం తీవ్ర అభ్యంతరకరమని, ఆక్షేపణీయమని మలిదశ ఉద్యమ నాయకులు, బిసి సంఘం జిల్లా నాయకులు డి. రామకోటమరాజు ఖండించారు. తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఆయన ఖండిస్తూ సోమవారంపత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూ న్యూస్ కార్యాలయాన్ని ధ్వంసం చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజలను జాగృతం చేయటం, చైతన్యపరచటం



ఏమాత్రం ఇష్టం లేని వారే ఈ దాడికి పాల్పడ్డారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటివి వాంఛనీయం కాదని స్పష్టం చేశారు. ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులు ఖండించాలని, ఇటువంటి ఘటనలు జరగకుండా తక్షణమే వారిని అరెస్టు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి.

నేలకొండపల్లి, జూలై 14 ప్రజా జ్యోతి :

ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు సూచించారు. మండలంలోని అప్పలనరసింహాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సాయి మాధవ్, లీలా లు బ్యాగ్లను ఉచితంగా పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ప్రభుత్వ " పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ఫలితాలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు బాగు కోసం స్థానికులు సహాయ సహకారాలు అందించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ పాఠశాలల కన్నా... ప్రభుత్వ పాఠశాలలే మిన్న. అనే నినాదాం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. 50 మంది విద్యార్థులకు బ్యాగ్ లు అందించిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మన్నె నగేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎన్.వీ.ఎల్.భవాని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లూర్దుమేరీ, గ్రామ పెద్దలు బందెల ప్రసాద్, వీరబాబు, శ్రీనివాసరావు, శేషయ్య, భాస్కర్రావు, గోవిందరావు, ఉపాధ్యాయులు కిషన్ నాయక్, రామూర్తి తదితరులు

## .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.

- ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను అభివృద్ధి చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్

భద్రాచలం టౌన్, జులై 14(ప్రజాజ్యోతి):

భద్రాచలం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులను నుండి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడంతో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల




లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.భద్రాచలం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల లో సెమినార్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెమినార్ హాల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కళాశాల లో టాయిలెట్లు పరిశుభ్రత లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,బాయ్స్ విద్యార్థులకు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.బాయ్స్ టాయిలెట్సును వెంటనే నిర్మించాలని అన్నారు.కళాశాల చుట్టు పక్కల దోమల నివారణ మందు పిచికారి చేయించాలని అన్నారు. కళాశాల చుట్టు పక్కల పారిశుధ్యం పనులు వెంటనే నిర్వించాలన్నారు.జూనియర్ కళాశాలలో వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు తగట్టుగా తరగతి గదుల్లో బల్లలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను అభివృద్ధి చేసి విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలకు దూరం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.భద్రాచలం జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సౌజన్య,పవన్, కళ్యాణ్,గీత,అముల్యా,అనిత, స్వరూప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దివ్యాంగుల గోడు పాటించుకోదా

- ఈ నెల16న సిద్దిపేటలో దివ్యాంగుల సన్నాహక సమావేశం.
- ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక
- దివ్యాంగుల విజయవంతం చేయండి

సిద్దిపేట జులై14 ప్రజాజ్యోతి:
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా దివ్యాంగులకు నెలకు 6000, చేయూత, ఆసరా పెన్షన్లను నాలుగు వేలకు పెంచాలనివికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు దండు శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లిగారి యాదగిరి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 13న హైదరాబాదులో దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు దివ్యాంగుల సింహగర్జన కార్యక్రమం విజయవంతం చేయడం కోసం సిద్దిపేటలో ఈనెల 16న సన్నాక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్లో జరిగే ఈ సన్నాహక సమావేశంలో చేయూత, ఆసరా, దివ్యాంగుల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోచిట్టెల సంపత్, బొంగోని శ్రీశైలం, జింక యాదగిరి, పిడిశెట్టి నారాయణ,అసర్ల రమేష్,సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్, ఎవీస్పీ కో-ఇంచార్జి,పెర్క పర్శరాములు జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోహిత్ సాయి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట ( ప్రజా జ్యోతి )
బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో లోహిత్ సాయి హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోనీ గత కొంతకాలంగా లోహిత్ సాయి హాస్పిటల్లో ట్రీట్మెంట్ సరిగా ఇవ్వకుండా ప్రజల



ప్రాణాలతో చెలగాటమాడుతు పైసలకు కక్కృతి పడుతు హాస్పిటల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. మొన్న సిద్దిపేట పట్టణానికి చెందిన అహ్మద్ ఇర్ఫాన్ ఉద్దీన్ అనే వ్యక్తి నడుచుకుంటూ హాస్పిటల్ కి రాగా అపెండెక్స్ అని చెప్పి డాక్టర్లు ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లి మళ్ళీ బీపీ ఎక్కువ అయింది ఎమర్జెన్సీ ఉందని చెప్పేసి హైదరాబాద్కు రిఫరీ చేయగా అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మరణించడం జరిగింది. ఇదే విషయమై ఆసుపత్రి సిబ్బందిని నిలదీయగా వారు పొంతనలేని సమాధానం చెప్తూ వారిని తప్పుదో పట్టించారు. ఇలాంటి సంఘటనలు హాస్పిటల్లో గతంలో ఎన్నో జరిగిన జిల్లా వైద్యాధికారుల నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ మామూలు వసూలు తీసుకుంటూ మాకేం తెలియదు అన్నట్టు చేతులు దులుపుకుంటున్నారు. తక్షణమే ఈ హాస్పిటల్ పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ డిమాండ్ చేసింది. లేదంటే దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగా బాబు స్వామి రాజు మహేష్ పాల్గొన్నారు.

### ఖాజీపూర్ గ్రామంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై14:
తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గం బీసీల కోసం ప్రత్యేకంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ (ఆర్డినెన్స్) తీసుకువచ్చి మంత్రివర్గ క్యాబినెట్ ఆమోదం పొందడంతో సోమవారం రోజు మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో బీసీ నాయకులు మరియు కాంగ్రెస్ యువ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి



అలాగే రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ప్రతి రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేయడం తప్ప ఏమీ చేయలేదని అని తెలుపుతూ నేడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్గం బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి (ఆర్డినెన్స్) తీసుకువచ్చి బీసీలను రాజకీయంగా మరియు ఆర్థికపరంగా అభివృద్ధి చెందిన విధంగా ముందు కొనసాగడం అలాగే సీఎం చొరవతో రాబోవు కాలంలో బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని అన్నారు.కాంగ్రెస్ మద్దూర్ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.గతంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో తెలిపిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని హామీ ఇవ్వడం నేడు అమలు కావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు,యువ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సంత గా మారిన పంక్షన్ హాల్..!

## - మందుబాబులకు కేరాఫ్ అడ్రస్ గా ఫంక్షన్ హాల్
## - పంక్షన్ హాల్ పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్

జగదేవపూర్, జూలై 14(ప్రజాజ్యోతి):
మందుబాబులకు కేరాఫ్ అడ్రస్ గా ఫంక్షన్ హాల్ మారిందని కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రూ .1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ఫంక్షన్ హాల్ పనులను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో గ్రామాల్లో ఫంక్షన్హాళ్లను అత్యాధునిక హంగులతో నిర్మించాలని. గ్రామాల్లో శుభకార్యాలు, పెండ్లిళ్లు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అప్పటి మాజీ సిఎం కేసీఆర్ ప్రభుత్వంలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించిన విషయం తెలిసిందే



దాంట్లో భాగంగానే మండలంలో రూ.1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పంక్షన్ హాల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని మిగిలిన ఐదు శాతం పనులు పూర్తి చేసి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఫంక్షన్ హాల్ పనులు తొంబై శాతం పూర్తిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు శాతం పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది అని చెప్పారు. అబద్దాలు చెప్పడం తప్ప అభివృద్ధి పనులు చేసిందేమీ లేదని వారు సూచించారు. తెలంగాణలో కేసీఆర్ పాలన ఐఫోన్ ల ఉంటే రేవంత్ పాలన చైనా ఫోన్ ల ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో మాత్రం మందు బాబులకు అడ్డగా, పశువులకు సంతగా మారిందని విమర్శించారు. ఫంక్షన్ హాల్ లో ఎటు చూసినా బీరు సీసాలు కాల్చిపడేసిన బీడీలు సిగరెట్లు గుట్కా ప్యాకెట్లు, పశువుల మేతకు గడ్డి నిల్వ ఉంచారని అన్నారు. ఫంక్షన్ హాల్ ప్రాంతం దూరం కావడంతో



గంజాయి కూడా పిలుస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగిలిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఏక్బల్, మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, మండల యూత్ విభాగం అద్యక్షులు బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్మాయిల్, బషీర్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవిక యౌజన ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి

**వన మహోత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తి చేయాలి**

**ఈనెల 14 నుండి 18 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి , జూలై 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :
కేంద్ర ప్రభుత్వం ,పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవిక యోజన కార్యక్రమం పై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో



పనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు, నిర్మాణ కార్మికులు ,గృహ కార్మికులు, వ్యర్థ పదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు.
టార్గెట్ ను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50% కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్ధిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు. జిల్లాలో వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంప్రారంభమైందన్నారు. మొక్కలు నాటడానికి ఫిట్టింగ్ అండ్ ప్లాంటేషన్ సంబంధించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతి గృహాలను తనిఖీ చేయాలని సేఫ్టీకి సంబంధించి ఆహార నాణ్యతకు సంబంధించి విధిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వారంలో ఒకరోజు ప్రత్యేక అధికారులు కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ




చేయాలన్నారు. అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహోత్సవం సిద్ధం చేయాలన్నారు. ఈనెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు టు బిహెచ్కె గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్లతో గృహజ్యోతి దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి ,డిఆర్ఓ పద్మజరాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక విడుదల చేసిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 14:



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రిక ను జిల్లా కేంద్రం కలెక్టర్ ఛాంబర్లో విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన వారికి మరియు పదవ తరగతి ఫెయిల్ అయ్యి 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం,15 సంవత్సరాల నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం లేదా ఇంటర్మీడియట్ మానేసిన వారికి మరియు ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంటుందని మహిళలకు పలు వృత్తి విద్య వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు అడ్మిషన్ పొందిన వారికి సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహిస్తారు.సరళమైన సర్వత్రిక విద్యా విధానం, వృత్తి విద్య ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఉంటుందని ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏవైనా ఐదు సబ్జెక్టులో కోడ్స్ పూర్తి చేయొచ్చని తెలిపారు.మహిళలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్ లకు మరియు మాజీ సైనికఉద్యోగాల పిల్లలకు ఫీజు రాయితీ కలదని ఇందుకు గరిష్ట వయసు పరిమితి లేదని అన్నారు.అదేవిధంగా ఉల్లాస్ నవభారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా జిల్లాలో అవగాహన కల్పించడం జరుగుతుందని కనీసం చదవడం రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం విధానాలతో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబడతాయని తెలియజేశారు.అందులో భాగంగా బడి మానేసిన విద్యార్థులని గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ చేయించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డా గోవింద రాజు మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కేంద్రాలలో అడ్మిషన్ జరుగుతున్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్ కోసం జిల్లాలోని ఆయా సెంటర్లలలో సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎ ఎం ఓ విద్యాసాగర్,మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, డి ఎస్ ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ వాసి మృతి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 14:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర 14.07.2025 సోమవారం ఉదయం 09:00 గంటల కు మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన గుబ్బ చంద్రకళ,వయస్సు:50 సం"వృత్తి గృహిణి, బీచుపల్లి టెంపుల్ దర్శనానికి అని వచ్చింది బీచుపల్లి పుష్కర ఘాట్ దగ్గర కృష్ణ నదిలో నీళ్ల పంపుకు తగిలి ఉండగా అక్కడ జాలర్లు ఆమెను చూసి ఒడ్డుకు



తెచ్చి చూడగా ఆమె అప్పటికే మరణించింది మృతురాలు అధిక బరువు వలన నీళ్లలో దిగి ప్రమాదవశాత్తు జరిగి ఉండవచ్చు అని తన భర్త గోపాల కృష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ పోస్టుమార్టం నిమిత్తం గద్వాల్ ఆసుపత్రికి తరలించామని ఇటిక్యాల ఎస్సై వి, వెంకటేష్ తెలిపారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

మొదటిపేజీ తరువాయి..

కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967